ఈనాడు అమరావతి

సోమవారం 14 ఆగస్టు 2017 | 20 పేజీలు



విజయవాడ ఐఎంఏ హాల్లో జరుగుతున్న ఈశాన్య, దక్షిణ భారత రచయితల సమావేశాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం నిర్వహించిన అస్సామీ సంప్రదాయ బిహు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివరాలు... 3లో

వనితా అందుకో.. 8లో

రైల్వేస్టేషన్ జన సంద్రం 9లో

అదుపులో సెల్లు అనుబంధాల హరివిల్లు మధ్య పేజీల్లో




భవానీ ద్వీపానికి అభివృద్ధి అందాలు

- మ్యూజికల్ ఫౌంటెన్ నిర్మాణం!
- వచ్చే జనవరి నాటికి అందుబాటులోకి
- రూ.16 కోట్లతో పనులు
- సిద్ధమవుతున్న బృహత్తర ప్రణాళిక

ఒకవైపు ఇంద్రకీలాద్రి.. అమ్మలగన్న అమ్మ కనకదుర్గమ్మ దేవాలయం.. ఇంకోవైపు ఉండ వెల్లిగుహలు.. మూడో పక్క అద్భుత కట్టడం ప్రకాశం బ్యారేజీ.. నడుమ భవానీ ద్వీపం.. పర్యటకుల మనసు ఉల్లాసానికి ఇంతకంటే ఏం కావాలి..? కానీ ఆ పర్యటక ప్రాంతం అంతర్జాతీయ సొబగులు దిద్దుకొంటోంది. భవానీ ద్వీపం అభివవృద్ధికి రూపొందించిన బృహత్తర ప్రణాళికలోని అంశాలను అమలు చేసేందుకు పర్యాటక సంస్థ సిద్ధమైంది.

ఈనాడు, అమరావతి

భవానీ ద్వీపం అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా రూపొందించాలన్న సీఎం చంద్రబాబునాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించనున్నారు. ఇందులో భాగంగానే తొలిసారిగా ఈ ద్వీపం అభివృద్ధికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి సంస్థను నియమించిన విషయం తెలిసిందే. భవానీ ద్వీపం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ (బీఐటీసీ) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ప్రత్యేకంగా టూరిజం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం కావడం విశేషం. ఏపీటీడీసీ అనుబంధంగా విజయవాడలోని భవానీ ద్వీపం టూరిజం కార్పొరేషన్ పని చేస్తుంది. 2019 లక్ష్యంగా భవానీ ద్వీపాని అన్ని హంగులు సమకూర్చాలని నిర్ణయించారు. సేవారంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంగా అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా చాటే విధంగా వచ్చే రెండేళ్లలో ద్వీపాన్ని అభివృద్ధి (మిగతా 19లో)



బ్యారేజీకి సాగర్ జలాలు

- నీటి మట్టాన్ని కొనసాగించేందుకు నిర్ణయం
- రెండు జిల్లాల్లో పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- అరకొర వానలతో పెరిగిన డిమాండ్
- భారీ వర్షాలపైనే డెల్టా రైతుల ఆశలు

ఈనాడు - అమరావతి

ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు ఆశించిన మేరకు కురుస్తాయన్న అంచనాలు తల్లకిందులయ్యాయి. దీంతో ప్రభుత్వం కృష్ణా డెల్టాకు గతంలో ఎన్నడూ లేనంతగా చాలా ముందుగానే సాగు నీటిని విడుదల చేసింది. కృష్ణాలో నీరు లేకపోయినా పట్టిసీమ జలాలకు తోడు వరుణుడు కరుణిస్తాడన్న ఆశతో ప్రభుత్వం ధైర్యం చేసింది. దీనికి తగ్గట్లుగానే రైతులు కూడా తుపాన్ల లోగానే దిగుబడిని తెచ్చుకునేందుకు ముందస్తుగా వరి నాట్లు వేశారు. అరకొర వర్షాలు తప్పితే పదునైన వాన పడలేదు. ఎగువ నుంచి నీటి జాడ లేకపోవడంతో కేవలం పట్టిసీమ నీటిపైనే ఆధారపడాల్సిన (మిగతా 19లో)

దుర్గమ్మ ఆదాయం పైపైకి..!

- గత ఏడాదిలో అన్నింటా పెరుగుదల
- రాజధాని, ఆలయంలో సంస్కరణల ఫలితం
- విరాళాల సేకరణలో రెట్టింపు వృద్ధి



ఈనాడు, అమరావతి

ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయ ఆదాయం గతేడాది వ్యవధిలో గణనీయంగా పెరుగుతూ వస్తోంది. రాజధానిలో ఉన్న అతిపెద్ద దేవాలయం కావడం, ఏడాది వ్యవధిలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ఆలయ ఆదాయంలో వృద్ధి కనిపిస్తోంది. ప్రస్తుతం దుర్గగుడి సమగ్ర అభివృద్ధికి బృహత్తర (మిగతా 19లో)



ఆట, పాటలతో, శారీరక వ్యాయామాలతో విజయవాడ నగరంలోని బీఆర్‌టీఎస్ రహదారిలో ఆనంద ఆదివారం కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ప్రయోజ్ సంస్థ ఆధ్వర్యంలో యువతీ యువకులు మట్టి గణపతులపై అవగాహన కల్పించారు. వివరాలు... 20లో



జాతీయ రహదారుణం!



నడిచేందుకు నానా అవస్థలు

చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిలోని బాపులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో, పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలతో చేపట్టిన మురుగు కాల్వల పూడికతీత కార్యాచరణ ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం లభించేలా చేసింది. ఇదే తరుణంలో హనుమాన్‌జంక్షన్‌లో కొన్ని కొత్త ఇక్కట్లు ఉత్పన్నం చేసింది. గత పది రోజులుగా సాగుతున్న ఈ ప్రక్రియలో 16వ జాతీయ రహదారి వెంబడి చేపట్టిన పూడికతీత పనులతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. రహదారి కుచించుకుపోవడం, దుకాణాలు, నివాసాల ముందు వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. దుర్గంధం, దోమలు, ఈగల బెడద ఎక్కువయ్యాయి. పూడిక తీసిన వ్యర్థాలను జాతీయ రహదారి వెంబడి పోయడంతో పాదచారులు రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల బురద ఎండిపోయి గాలికి ఎగురుతుండటంతో ధూళి కాలుష్యం అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో గత రెండ్రోజుల్నుంచీ వ్యర్థాలను తరలించే ప్రక్రియ చేపట్టారు. ఇది పూర్తి స్థాయిలో జరిగి, రహదారి మొత్తాన్ని పూర్తిగా శుభ్రం చేస్తే గానీ ఈ అగచాట్ల నుంచి ప్రజలకు ఉపశమనం లభించదు. ఇప్పుడు భారీ వర్షాలు పడే అవకాశముందని వార్తలు వెలువడుతున్నందున తక్షణమే దీనిని ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్ గ్రామీణం

దేశభక్తి ఉట్టిపడేలా తిరంగా రన్



ప్రదర్శనగా వెళ్తున్న భాజపా నేతలు

భవానీపురం, న్యూస్‌టుడే: క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భాజపా నాయకులు తిరంగా ద్విచక్ర వాహన ప్రదర్శనను ఆదివారం ఉదయం నిర్వహించారు. నాయకులు జాతీయ జెండాలు పట్టుకుని విజయవాడ నగరంలోని వీధుల్లో వాహనాలపై ప్రదర్శనగా వెళ్లారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన బీఆర్‌టీఎస్‌రోడ్డు, ఏలూరురోడ్డు, గుణదల కూడలి మీదుగా సాగింది. భరతమాత వేషధారణలతో భాజపా మహిళా నేత ఆకట్టుకున్నారు. భాజపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్నేహితుడే.. నమ్మకంగా దోచేశాడు

నగల చోరీ కేసులో నిందితుడి అరెస్టు

పెదకాకాని, న్యూస్‌టుడే: స్నేహితుడే కదా అని నమ్మకంగా ఇంట్లోకి రానిస్తే దీన్ని అదునుగా భావించి బంగారు నగలను చోరీ చేసిన సంఘటన పెదకాకానిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెదకాకానిలోని సదాశివ కాలనీలోని శీతలపానియాల దుకాణం నిర్వాహకురాలు రమాదేవి ఇంట్లో ఈ నెల 10వ తేదీన 40 సవిర్ల బంగారం చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇంటి విషయాలు బాగా తెలిసిన వారే దొంగతనం చేసి ఉంటారని అనుమానం కలగటంతో ఆ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. రమాదేవి కుమారుడు కృష్ణ భరత్, నవీన్‌కుమార్ రెండేళ్లుగా స్నేహితులు. నవీన్‌కుమార్ చెడు అలవాట్లకు బానిసయ్యాడు. కృష్ణ భరత్ ఇంటికి వెళ్లిన సమయంలో బీరువా తాళాలు దాచిపెట్టే స్థలాన్ని చూశాడు. బీరువాలోని నగలను ఎవరికీ అనుమానం రాకుండా దొంగనతం చేయాలని ప్రణాళిక వేశాడు. ఇంట్లో ఎవ్వరూ లేని సమయం కోసం వేచి చూసి 10వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో రాడ్డుతో తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లాడు. తాళాలతో బీరువాను తెరిచి బంగారు నగలు ఉన్న బ్యాగును తీసుకొని వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసిన నేపథ్యంలో పోలీసులు నవీన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ చేసినట్లు అంగీకరించాడు. దాచిన నగలను అతడి నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్పీలు సుబ్బరాయుడు, తిరుపాల్, డీఎస్పీ మల్లికార్జునరావు, గోగినేని రామాంజనేయులు, సి.ఐ. చంద్రమౌళి, ఎస్.ఐ.రంగారావు నిందితుడిని అరెస్టు చూపారు.

తెలుగు వెలుగులు నింపిన 'భారతీయుడు'

గుంటూరు సాంస్కృతికం: భారతీయుడు అనే ఓ వినూత్న సాహిత్య రూపకం ఆధునిక దివంగత కవులను మరోసారి నేటి సమాజానికి పరిచయం చేసింది. స్థానిక బృందావన గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయం పద్మావతి కల్యాణ వేదికన 'భారతీయుడు' అనే సాహిత్యరూపకం ఆదివారం రాత్రి ప్రదర్శితమైంది. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ రావి రంగారావు సాహిత్యం పీఠం ఈ రూపకాన్ని ప్రదర్శింపజేసింది. సగటు భారతీయుడు భారతదేశానికి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని, సమకాలీన చైతన్యాన్ని, విశ్వదృష్టి నైజాన్ని నేర్పిన కవులను ఆహ్వానించి వారిచేత వారి కవిత్వాల్లోని విశేష అంశాలను చెప్పించారు. పలువురు.. ప్రముఖ కవుల పాత్రలను పోషించారు. రాయప్రోలు సుబ్బారావుగా డాక్టర్ రామడుగు వెంకటేశ్వరశర్మ, దాశరధి పాత్రలో డాక్టర్ కలవకొలను సూర్యనారాయణ, జాషువాగా డాక్టర్ దేవరపల్లి ప్రభుదాస్, కరుణశ్రీ పాత్రలో కొల్లూరి నాగేంద్రం, తుమ్మల సీతారామమూర్తిగా నందిపాటి శివరామకృష్ణయ్య, గరిమెళ్ళ సత్యనారాయణగా మాడభూషి ఘనశ్యామాచార్యులు పద్యాలు, పాటలు, కవితలతో ఆయా పాత్రల కవితా విశేషాలను వివరించారు. భారతీయుడుగా పాత్రధరించిన రావి రంగారావు ఆయా పాత్రలు, పాత్రధారుల విశేషాలను మధ్యమధ్యలో విశ్లేషించి చెప్పారు. తొలుత డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి సభకు కవులను పరిచయం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య జ్యోతిప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పద్యకవి డాక్టర్ సూర్యదేవర రవికుమార్ తదితరులు కవులను సత్కరించారు.



మాట్లాడుతున్న రావి రంగారావు



ఆశ: పల్లె, పట్టణం నగరాల్లో.. ఆర్థిక వెసలుబాటు లేని విద్యార్థులు ..చిన్న వయసులో ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని ఆశించేవారు ఇంటర్ పూర్తి చేసిన తర్వాత టీటీసీ (డైట్‌సెట్)ని ఎంచుకుని దాని కోసం పోరాటం చేసి సీటు సాధిస్తుంటారు.

నేడు: పరీక్ష అయిపోయింది. ఫలితాలు ప్రకటించ లేదు. ఎప్పుడు ప్రకటిస్తారో కూడా తెలియదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. నేటికి విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు అవుతోంది. దీనితో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

ఎదురుచూపులు..!

డైట్ సెట్ ఫలితాల జాప్యంతో ఆందోళన

సీఎంగారు మీరు స్పందిస్తేనే పరిష్కారం

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

అమరావతి జిల్లాలైన గుంటూరు, కృష్ణాలలో ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో 5320 టీటీసీ సీట్లు ఉన్నాయి. వాటి కోసం రెండు జిల్లాల్లో 45వేల మంది విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ సీట్లను డైట్ సెట్‌లో ర్యాంకుల ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేయాల్సి ఉంది.

అయోమయం

జూన్ 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించారు. అదే నెలాఖరికి ఫలితాలు రావాల్సి ఉన్నా.. నేటికీ ప్రకటించ లేదు. ఆ సీట్లపై ఆశలు ఉన్నవారు ఆ ఫలితాల కోసం ఎదురు చూస్తూ డిగ్రీలో చేరకుండా అయోమయంలో ఉండిపోయారు. డైట్ సెట్‌లో సీటు రానిపక్షంలో ఒక ఏడాది విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితి ఉందని, ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని వారు వేడుకుంటున్నారు.

భయం

డిగ్రీలో చేరదామంటే ప్రభుత్వ కళాశాలల నిర్వహణ సరిగా లేదు. ప్రయివేటులోనే చేరాల్సి ఉంది. వాటిలో చేరితే అప్పోసప్పో చేసిన కట్టిన ఫీజలు..టీటీసీ సీటు వస్తే మళ్లీ తిరిగి ఇస్తారో లేదో అనే డోలాయమానంలో ఉన్నారు.

సీఎం స్పందిస్తేనే

ఈ సమస్య రాష్ట్రానికి సంబంధించి లక్షల మంది విద్యార్థులతో ముడిపడి ఉంది. వెంటనే సీఎం స్పందిస్తే పరిష్కారం లభిస్తుందని అభ్యర్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

వెంటనే ఫలితాలు ప్రకటించాలి

టీచర్ ట్రైనింగ్ కోర్సు పక్కాగా నిర్వహించేందుకు ఇంటర్, పదో తరగతి మాదిరిగా ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి నియామకాలు చేపట్టాలి. డైట్ సెట్‌ను ప్రభుతం నిర్లక్ష్యం చేస్తుంది. అకడమిక్ టైంటేబుల్ సరిగా అమలుకావడం లేదు. ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయులను అందించే ఈ కోర్సును ప్రాధాన్యత ఇవ్వాలి. వెంటనే ఫలితాలు ప్రకటించి..ఆపై కౌన్సెలింగ్‌ను నిర్వహించాలి. **- భగవాన్‌దాస్ , ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి.**



సదస్సులో మాట్లాడుతున్న విక్రమ్ కోడం

ఫార్మసీలో ప్రయోగాత్మక విద్యాబోధన



విదేశాల్లో కన్నా భారత్‌లోనే అవకాశాలెక్కువ

ఘనంగా ముగిసిన ఫార్మోరియా సదస్సు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, జూపూడి, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగానికి భారత్‌లో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఇబ్రహీంపట్నం నిమ్రా కళాశాలలో నిర్వహించిన ఫార్మోరియా సదస్సులో నిపుణులు పేర్కొన్నారు. టైకీ ఇన్నోవేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ఫార్మోరియా సదస్సు ఆదివారంతో ముగిసింది. ఈ సదస్సులో 120 మంది ఫార్మా రంగానికి చెందిన ఆచార్యులు, ఉపన్యాసకులు హాజరై.. విద్యార్థులకు అవగాహన కలిగించారు. విదేశాల్లో కన్నా భారత్‌లోనే ఫార్మసీ రంగం ఎదగడానికి అవసరమైన మౌలిక వసతులు విస్తారంగా ఉన్నాయన్నారు. భారత్‌లోని ఫార్మసీ కళాశాలల్లో విద్యాబోధన ప్రయోగాత్మకంగా ఉండటంతో విద్యార్థులు ఈ కోర్సు పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. హాస్పటల్, క్లినికల్, ఫార్మసీలలో ఫార్మ్‌డీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. విస్తరిస్తున్న ఫార్మసీ రంగానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సదస్సులో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ సీఈవో తుమ్మల నాగప్రసాద్, ఓమ్ని సీఈవో విక్రమ్ కోడం, రెడ్డీస్ ల్యాబ్స్ క్లినికల్ ఆపరేషన్ డైరెక్టర్ రంజిత్, క్లినికల్ ఫార్మసిస్టు రవిచంద్ర, బయోక్విస్ట్ నిపుణులు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఐదు రాష్ట్రాలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు హాజరయ్యారు.

☛ ఫార్మోరియా సదస్సులో విద్యార్థులకు నిర్వహించిన క్లినికల్ ఛాలెంజ్‌లో తిరుపతి వెంకటేశ్వర కళాశాల విద్యార్థిని వైష్ణవి, పోస్టల్ ప్రజంటేషన్‌లో చెన్నై అన్నామలై యూనివర్సిటీకి చెందిన మహ్మద్ షరీఫ్, హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలకు చెందిన సుష్మ, ఓరల్ ప్రజంటేషన్‌లో కర్ణాటక ఏఆర్ఎం యూనివర్సిటీకి చెందిన ఫరున్ మీరన్, అన్నామలై యూనివర్సిటీ విద్యార్థిని పి.కావ్య విజేతలుగా నిలిచారు.

☛ ప్రాంగణ ఎంపికల కోసం టైకీ ఇన్నోవేషన్స్ సంస్థ అపోలో, రెడ్డీస్, బయోక్విస్ట్ సంస్థల తరపున రాత పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షల్లో 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అపోలో ఆసుపత్రిలో క్లినికల్ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు నిర్వహించిన రాత పరీక్షల్లో 100 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. రెడ్డీస్ ల్యాబ్స్‌లో హాస్పటల్ ఫార్మసిస్టులకు నిర్వహించిన రాత పరీక్షల్లో 50 మంది పాల్గొన్నారు. బయోక్విస్ట్ సంస్థ కోసం నిర్వహించిన మెడికల్ రైటర్స్ రాత పరీక్షల్లో 25 మంది పాల్గొన్నారు. వీరిలో 75 నుంచి 80 మార్కులు సాధించిన విద్యార్థుల జాబితాలను ఆయా కంపెనీలకు పంపనున్నట్లు టైకీ ఇన్నోవేషన్స్ సీవోవో రమేష్ తెలిపారు.

ఉన్నత ఉద్యోగ అవకాశాలు

ఫార్మసీ కోర్సులకు ఉద్యోగ అవకాశాలపై కళాశాలలో అవగాహన కల్పించలేదు. ఇక్కడికి రావడం వల్ల ఫార్మసీ విద్యార్థులు ఎన్ని రంగాల్లో ఉపాధి పొందవచ్చే తెలిసింది. ఉద్యోగాలు సంపాదించడం, అనంతరం వాటిల్లో ఎలా ఉన్నత స్థాయిల్లోకి ఎదగడం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు తెలిపారు. **- కె.రామ్‌జీ, ఆంధ్రా యూనివర్సిటీ, ఫార్మ్‌డీ విద్యార్థి**

సమాజానికి అవసరమైన సేవలు

ఫార్మసీ కోర్సులు చదివిన తర్వాత సమాజానికి అవసరమైన సేవలు అందించవచ్చున్న విషయం ఫార్మోరియా సదస్సు ద్వారా తెలిసింది. ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్తుపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకోక పోవడం వల్ల చిన్న ఉద్యోగాల్లోనే స్థిరపడుతున్నారన్నారు. ఫార్మోరియాలో పలువురు తమ అనుభవాలను పంచుకున్న తర్వాత ఈ రంగంలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించవచ్చున్న నమ్మకం ఏర్పడింది.
- షేక్ రుయాన్, హైదరాబాద్

భిన్నంగా ఉంది

గతంలో కొన్ని ఫార్మా సదస్సుల్లో పాల్గొన్నాం. అయితే వాటికన్నా ఇక్కడ భిన్నంగా నిర్వహించారు. విదేశాల్లో ఉద్యోగాలు సంపాదించాలంటే ఎటువంటి అర్హత పరీక్షలు రాయాలన్న విషయంలో స్పష్టత వచ్చింది. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నా, అంతకన్నా ఎక్కువ అవకాశాలు భారత్‌లో ఉన్నాయన్న సంగతి ఫార్మోరియా కార్యక్రమంలో తెలుసుకున్నాను. ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాల పట్ల ప్రభుత్వం విస్తృత ప్రచారం కల్పించాలి.
- ఫయాజ్ అహ్మద్, ఆంధ్రాయూనివర్సిటీ ఎంఫార్మసీ

నిపుణుల సలహాలు ఆచరణీయం

ఫార్మోరియాలో తమకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఫార్మసీ రంగ నిపుణులతో ఇప్పించారు. ఫార్మసీ రంగం పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగింది. విదేశాల్లో కన్నా భారత్‌లోనే ఫార్మసీకి మంచి అవకాశాలు ఉన్న విషయం అవగతమైంది. ఈ కోర్సు పూర్తి చేశాక ఇక్కడే సేవలందిస్తాను. **- వి.నవ్య, విశ్వభారతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, పేరిచర్ల**

సమన్వయమే ప్రధానం

ఫార్మోరియా సదస్సు నిర్వహించే విషయంలో విభాగాలను సమన్వయం చేసే అనుభవం లభించింది. కార్పొరేట్ సంస్థలో కొలువు సాధించడానికి ఇది ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నా. సదస్సును విజయవంతం చేసేందుకు ప్రణాళిక, పని విభజన, సమయపాలన అవసరం. పని విభజన వల్లే సదస్సు విజయవంతమైంది. **- భార్గవసాయి, ఈవెంట్ డైరెక్టర్, మల్లారెడ్డి కళాశాల**

విధి నిర్వహణలో ఉపయోగం

సమావేశాలు, సభలు, శిబిరాల నిర్వహణలో సహనం, ఓర్పు ప్రధానం అనే విషయం ఈ కార్యక్రమం ద్వారా తెలిసింది. విద్యార్థి దశలోనే సమన్వయంతో సదస్సులు నిర్వహించే అనుభవం కలిగింది. విధి నిర్వహణలో ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. **- సందీప్ చక్రవర్తి, రాజీవ్ గాంధీ ఫార్మా కళాశాల, కర్ణాటక**



దీపాలతో స్వాగతం

అదిరే.. అదిరే..

విజయవాడలోని జైన మహిళ సంఘం సంభవ్ కళామందిర్ వార్షికోత్సవం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మహిళలు దీపాలతో స్వాగత నృత్యం చేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరనీ ఆకర్షించాయి.- ఈనాడు, విజయవాడ





వివిధ రకాల వస్త్రధారణలతో చిన్నారుల నృత్యాలు

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే : జైనులకు అత్యంత ఇష్టమైన దైవంలో ఒకరైన నేమీనాథ్ తీర్తన్‌ఖర్ భగవాన్ జీవిత చరిత్రను స్మరించుకునేందుకు గవర్నర్‌పేట ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో నాటకం ప్రదర్శించారు. జైనిజం అనేది అహింసో పర్మో ధర్మ్ అని తెలుపుతూ చేసిన ఈ నాటకం అందరినీ ఆకట్టుకుంది. జైనులకు 24 మంది పీర్తనఖర్‌లు ఉంటారని, అందులో ఒకరు నేమీనాథ్ భగవాన్ అని, ఆయన చరిత్రను తెలుసుకుని, సేవ చేసుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని నిర్వాహకులు సంభవనాథ్ జైన్ తెలిపారు.



నాటకంలో ఓ సన్నివేశం





అలరించిన అస్సామీ నృత్యాలు

గవర్నర్‌పేట(విజయవాడ), న్యూస్‌టుడే: గవర్నర్‌పేటలోని ఐ.ఎం.ఎ. హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' ఆదివారం ప్రారంభమైంది. దీనిని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగులో ప్రసిద్ధి పొందిన శ్రీశ్రీ గుర్రం జాషువా రచనలు హిందీలోకి ఆవిష్కరించారు. ఈ అనువాద గ్రంథాలను జి.వి.పూర్ణచంద్, నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ఆవిష్కరించారు. రాత్రి నిర్వహించిన అస్సామీ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాకారులు ప్రదర్శించిన బిహు నృత్యం ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది.



పర్యాటకం... పరుగులు

పర్యావరణ పర్యాటకానికి సాగర సంగమాన్ని ఎంపిక చేసిన అటవీశాఖ

త్వరలోనే ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు

న్యూస్‌టుడే, నాగాయలంక

ప్రకృతి సోయగాలతో విరాజిల్లే దివి ప్రాంత పర్యాటకాభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు అటవీ శాఖ ముందుకు వచ్చింది. అటవీ శాఖ, సీఆర్‌జడ్ నిబంధనలతో ఇంతవరకూ పర్యాటకులకు దూరంగా ఉన్న ఈ ప్రాంత అందాలను బాహ్య ప్రపంచం చూసేందుకు వీలు కల్పిస్తూ అటవీశాఖ దివి ప్రాంతంలో పర్యావరణ పర్యాటకాన్ని అభివృద్ధికి చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా తొలివిడతగా సాగరసంగమం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయనున్న అటవీ శాఖ రెండో దశలో నాగాయలంక మండలంలోని మడ అందాలపైన దృష్టి సారించాలని నిర్ణయించడంతో పర్యాటకులు, ప్రకృతి ప్రేమికుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపబోతోంది. రాష్ట్రంలో మరెక్కడా లేని రీతిలో విస్తారమైన మడ అడవి కలిగిన ఈ ప్రాంతంలో కృష్ణా వన్యప్రాణి అభయారణ్య విశేషాలన్నింటినీ పొందుపపరుస్తూ ఓ ప్రదర్శన కూడా ఏర్పాటు చేయనుండటం విశేషం.

దివి ప్రాంతానికి తీపి కబురు




దివి ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న ఈ ప్రాంత వాసుల కలలు అటవీ నిబంధనల కారణంగా ఇంతవరకూ కలలుగానే మిగిలిపోయాయి. 2004 కృష్ణా పుష్కరాల సందర్భంగా దివి ప్రాంతంలోని ప్రధాన దర్శనీయ క్షేత్రమైన సాగరసంగమాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పనికి ఆహార పథకం ద్వారా మట్టి రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాల నిధులతో సాగర సంగమం వరకు బీటీ రహదారిని కూడా అభివృద్ధి చేసింది. నాటి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పత్యేకంగా చొరవ తీసుకొని సాగరసంగమం వద్ద ఓ అతిథి గృహాన్ని, సముద్రం వద్ద డాల్ఫిన్ హౌస్ పేరుతో మరో అతిథి గృహాన్ని కూడా నిర్మించారు. అయితే 2006 నుంచి అటవీ శాఖ నిబంధనలు కఠినతరం కావటం, అత్యున్నత న్యాయస్థానం సైతం మడ అడవి విషయంలో అటవీశాఖ నిర్ణయం పైనే అభివృద్ధి జరగాలని సూచించటంతో దివి పర్యాటకంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ప్రభుత్వం నిర్మించిన రెండు అతిథి గృహాలను అటవీశాఖకు ప్రభుత్వం అప్పగించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేశారు. గత సంవత్సరం కృష్ణా పుష్కరాల్లో ఈ ప్రాంతానికి రహదారి ఏర్పాటుకు కూడా అనుమతులు ఇవ్వకపోవటంతో పుష్కరాలకు వచ్చిన యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో దివి పర్యాటక అందాలు అడవి కాచిన అందాలుగానే మిగిలిపోయాయి. తాజాగా అటవీశాఖ పర్యావరణ పర్యాటక అభివృద్ధికి ముందుకు రావటంతో దివి ప్రాంత వాసులు ఎన్నోఏళ్లుగా కలలు కంటున్న పర్యాటక అభివృద్ధికి మార్గం సుగమమైంది.

ప్రభుత్వం, అటవీ అధికారుల చొరవ వల్లే..

దివిప్రాంత అందాలు 'అడవి కాచిన అందాలు'గా మిగిలిపోతున్న విషయాన్ని 'న్యూస్‌టుడే' వెలుగులోకి తీసుకువచ్చింది. పర్యావరణ పర్యాటకానికి ఉన్న అవకాశాలపైనా పలు కథనాలు ప్రచురించింది. దీంతో ఎమ్మెల్యే, శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ ద్వారా అటవీ శాఖకు ఈప్రాంతంలోని అవకాశాలపై నివేదికను సమర్పించారు. కొందరు ఉన్నతాధికారులు దివి ప్రాంతంలో పర్యావరణ పర్యాటకానికి అనుమతులు రావటంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం గత సంవత్సరం విజయవాడ నుంచి సాగరసంగమం వరకు హెలికాప్టర్ ద్వారా రవాణా సౌకర్యం కల్పిస్తూ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేయటంతో పాటు అటవీశాఖ లోని ముఖ్య అధికారులతో మాట్లాడటంతో అటవీశాఖ ఎట్టకేలకు పర్యావరణ పర్యాటక అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

మొదటి దశలో..

అటవీశాఖ దివి ప్రాంతంలో చేపట్టనున్న పర్యావరణ పర్యాటకాన్ని రెండు దశల్లో అభివృద్ధి చేయనుంది. తొలిదశలో ఇప్పటికే కొంత మేర మౌలిక సదుపాయాలు ఉన్న సాగర సంగమం ప్రాంతంలో రూ. 28లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే ఉన్న రెండు అతిథి గృహాలను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావటం, మడ అడవులను వీక్షించే సదుపాయాన్ని కల్పించటం, కృష్ణా వన్యప్రాణి అభయారణ్య జీవజాతుల గురించి బాహ్య ప్రపంచానికి తెలియజెప్పటం తదితర కార్యక్రమాలను చేపట్టనుంది. కృష్ణా వన్యప్రాణి అభయారణ్యంలో పెరిగే మడ, తిల్ల తదితర వృక్షాలను ఒకే చోట పెంచి మడ బోట్‌వాక్‌కు ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా మడ అడవులను అటవీశాఖ నిర్మించే చెక్కల వంతెన తరహా నిర్మాణాలపై నడిచివెళ్లి చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. దీంతో పాటు సాగర సంగమం వద్ద ఏర్పాటు చేసిన డాల్ఫిన్ హౌస్‌లో కృష్ణా వణ్యప్రాణి అభయారణ్యంలో కనిపించే అన్ని రకాల జీవజాతుల ఆకృతులను ఫైబర్‌తో అందంగా మలిచి వాటికి సంబంధించిన వివరాలను ఆ బొమ్మల కిందే అందరికీ అర్థమయ్యేలా ముద్రించి మ్యూజియంను ఏర్పాటు చేయనున్నారు.



మడ బోట్‌వాక్



నాగాయలంక లైట్‌హౌస్

రెండో దశలో..

రెండో దశలో మడ అడవి ప్రాంతంలో పర్యాటకులు బోట్ల ద్వారా విహరించేందుకు ఏర్పాట్లు చేయటంతో పాటు దివి ప్రాంతానికి ఐకానిక్ సింబల్ లాంటి నాగాయలంక లైట్ హౌస్ ప్రాంతానికి పర్యాటకాన్ని విస్తరించేందుకు సన్నాహాలు చేస్తోంది. అటవీ అధికారులు రాష్ట్ర పర్యాటక శాఖ సూచించిన మేరకు దివి ప్రాంతంలోని మొత్తం మడ అడవి విస్తరించిన ప్రాంతం మొత్తానికి సంబంధించి ప్రతిపాదనలు పంపగా తొలిదశగా సాగర సంగమాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రమే అనుమతులు ఇచ్చారు. ఇక్కడి పర్యాటక అభివృద్ధిని పరిశీలించిన మీదట రెండో దశ పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేస్తామని అటవీశాఖ సహాయ కంజర్వేటర్ ఎన్.రామచంద్రరావు తెలిపారు.

ప్రజలకు అవగాహన

పర్యావరణ పర్యాటకం ద్వారా ప్రజలకు మడ అడవులపై అవగాహన కల్పించే వెసులుబాటు ఏర్పడుతుంది. సాగర సంగమం వద్ద పర్యావరణ పర్యాటకాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. డాల్ఫిన్ హౌస్‌వద్ద మ్యూజియం ఏర్పాటు చేసి జీవజాతులపై అవగాహన కల్పించటంతో పాటు వచ్చే పర్యాటకులకు ఆ ప్రాంతంలో వసతులు కల్పిస్తాం.



-ఎన్.రామచంద్రరావు, అటవీ శాఖ సహాయ కంజర్వేటర్

కీలక మలుపు

అటవీశాఖ పర్యావరణ పర్యాటకానికి అనుమతులు ఇవ్వటం ద్వారా దివి పర్యాటకానికి మంచి ఉత్తేజాన్ని ఇచ్చింది. సహజ సిద్ధమైన ప్రకృతి వనరులు, ఆధ్యాత్మిక కేంద్రాలున్న దివి ప్రాంతం ఇప్పటికే పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. సాగర సంగమంతో పాటు దివి ప్రాంతంలోని అన్ని ముఖ్య కేంద్రాల్లో పర్యాటకాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం.



- మండలి బుద్ధప్రసాద్, శాసనసభ ఉప సభాపతి

మునేరులో బాలుడు గల్లంతు

■ రెండు కిలోమీటర్ల మేర వెతికినా లభ్యం కాని ఆచూకీ ■ బంధువుల్లో ఆందోళన

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మునేరులో 12 ఏళ్ల బాలుడు గల్లంతైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా దర్శి మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన గుర్రపుశాల ఏడుకొండలు కుమారుడు వెంకట కోటేశ్వరరావు (12) మునేరులో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు ఎస్సై అవినాష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు తిరుపతమ్మ అమ్మవారికి మొక్కు తీర్చుకునేందుకు ఆదివారం రాంచంద్రాపురం గ్రామం నుంచి ఏడుకొండలు బంధువులు సుమారు 50 మంది వరకు పెనుగంచిప్రోలు తరలివచ్చారు. వారంతా మునేటి ఒడ్డున విందు ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం అమ్మవారికి పాలపొంగళ్లు సమర్పించిన అనంతరం బంధువులంతా వంట పనుల్లో నిమగ్నమయ్యారు. ఇద్దరు మిత్రులతో కలిసి కోటేశ్వరరావు మునేరులోకి వెళ్లాడు. వారు దిగిన చోట ఏటిపాయ లోతుగా ఉండటంతో పాటు నీటి ప్రవాహం వేగంగా ఉంది. ఈత రాకపోవడంతో బాలుడు నీటిలో కొట్టుకుపోయాడు. గమనించిన మిత్రులు వెంటనే వెళ్లి ఏడుకొండలుకు విషయం చెప్పారు. వారు వచ్చి వెతికినా కనిపించలేదు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై అవినాష్, సిబ్బంది, స్థానికంగా ఉన్న గజఈతగాళ్లు రాత్రి 7 గంటల వరకు నదిలో సుమారు 2 కిలోమీటర్లు గాలించారు. అయినా బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు. తమతో వచ్చిన బాలుడు నదిలో గల్లంతు కావడంతో మొక్కు తీర్చుకునేందుకు వచ్చిన భక్తుల్లో ఆందోళన నెలకొంది. వండుకున్న ఆహార పదార్థాలను తినకుండా రాత్రి వరకు బాలుడి కోసం వెతికారు.



మునేరు వద్ద బంధువులను విచారిస్తున్న ఎస్సై అవినాష్

తప్పిన ప్రమాదం

లారీని ఢీకొట్టడంతో ఆర్టీసీ బస్సులో మంటలు

ప్రయాణికులు సురక్షితం

కృష్ణలంక, న్యూస్‌టుడే: లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక్కసారిగా మొత్తం పొగ అలుముకుని మంటలు రేగడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. ఎవరికీ ఏ ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్ కూడలి వద్ద ఆదివారం ఉదయం ఈ సంఘటన జరిగింది. గుంటూరు డిపోకు చెందిన ఏపీ07టిజి 6789 నంబరు గల సూపర్‌లగ్జరీ బస్సు విశాఖపట్నం వెళుతుండగా.. విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలో వచ్చేసరికి ముందుగా వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు రేడియేటర్ పగిలి అందులోని వేడి నీరు పడి లోపల తీగలు కాలాయి. దీంతో షార్ట్‌సర్క్యూట్ అయి మంటలు వ్యాపించి పొగ అలుముకుంది. భీతిల్లిన ప్రయాణికులు ప్రధాన ద్వారా నుంచి వెలుపలకు వచ్చేందుకు యత్నించినప్పటికీ అది తెరుచుకోకపోవడంతో ఆందోళన చెందారు. ప్రమాదాన్ని గమనించిన స్థానిక ప్రజలు, పోలీసులు హుటాహుటిన బస్సు వద్దకు చేరుకుని అత్యవసర ద్వారాల గుండా ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. ముందు వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ సంఘటనతో రహదారిపై కిలోమీటరు మేర ట్రాఫిక్ స్తంభించింది. ఆర్టీసీ అధికారులు వేరొక బస్సు ద్వారా ప్రయాణికులను తరలించారు.



సంఘటనా స్థలంలో అల్లుకున్న పొగ

కౌన్సిల్ ఆమోదించాల్సిన కీలకమైన ప్రతిపాదనలు ఉన్నాయి. అందుకే 88కె కింద వాటిని సభ ముందుకు తెచ్చాను. పాలకులు ఆలోచించి ఆమోదించాలి.

- జె.నివాస్, నగరపాలక సంస్థ కమిషనర్

కమిషనర్ అదనపు అజెండా కింద ప్రవేశపెట్టిన ప్రతిపాదనల్లో పారిశుద్ధ్య సిబ్బంది కొనసాగింపు.. వారికి సంబంధించిన వేతనాల చెల్లింపు వంటి ముఖ్యమైన ప్రతిపాదనలు ఉన్నాయి. వాటిని ఆమోదించడం మంచిది.

- అధికారపక్షం కార్పొరేటర్లు

కౌన్సిల్లో తలొక మాట మాట్లాడొద్దు. కమిషనర్ ప్రతిపాదనలను తర్వాత సమావేశంలో ముందుకు తెచ్చి చర్చిద్దాం.. మీరేదో చెపితే కుదరదు. నాకు చెప్పాల్సినోళ్లు చెప్పారు.

- మేయర్ కోనేరు శ్రీధర్

ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ ప్రతిపాదనలపై పాలకుల తీరిది.



- సొంత ప్రయోజనాలకే పెద్దపీట
- కమిషనర్ ప్రతిపాదనలకూ దిక్కులేదు
- విజయవాడ కార్పొరేషన్ పాలకుల తీరిదీ..

అంతా మా ఇష్టం..

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

కొన్ని కీలక నిర్ణయాలపై విజయవాడ నగరపాలక సంస్థ పాలకపక్షం వ్యవహరిస్తున్న తీరు వివాదాలకు తావిస్తోంది. కొందరు ప్రజా ప్రతినిధులు చెప్పినట్లుగా కౌన్సిల్లో సభ్యులు వ్యవహరిస్తున్నారు. అధికారుల ప్రతిపాదనలకు సైతం విలువ లేకుండా చేస్తున్నారు. ప్రజా ప్రయోజనాలకు భిన్నంగా సొంత ప్రయోజనాలే మిన్నగా పాలకులు ఇటీవల కాలంలో వ్యవహరిస్తున్నారు. తమకు అనుకూలమైన ప్రతిపాదనలకే అత్యధికంగా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఫలాన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చెప్పారని మెజారిటీ ప్రతిపాదనలకు తెలిగ్గా తలాడించేస్తున్నారు. కీలకమైన వాటిని ఇష్టానుసారంగా వాయిదాలంటూ పక్కనబెట్టేస్తున్నారు. విపక్షాలకు చెందిన అనేక ప్రతిపాదనలు అసలు కౌన్సిల్‌కే రాకుండా చేసేస్తున్నారు.

నగరంలోని పలు స్థలాలు, కాలువ ఒడ్డు ప్రాంతాలు, పైవంతెన కింద ఉన్న విశాలమైన భూములు, కొండప్రాంతాల్లోని ఖాళీ ప్లాట్లను తమ ఇష్టానుసారంగా తమకు సానుకూలంగా ఉన్న వారికి, అయిన వారికి కట్టేబెట్టే తీర్మానాలు ఆమోదిస్తున్నారు. ఇటువంటి వాటి విషయంలో విపక్షాలు సరిగ్గా గొంతు ఎత్తలేకపోతుండగా, అధికారులు సైతం మిన్నకుంటున్నారు. ప్రతిపక్షాలు తమ అభ్యంతరాలను డీసెంట్ నోట్(అభ్యంతరం)లకే పరిమితం అవుతున్నారు.

నాన్చుడు ధోరణి

నగరపాలక సంస్థకు చెందిన వివిధ వాణిజ్యస ముదాయాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న వందల మంది వ్యాపారాలు తమ దుకాణాల లీజులను పునరుద్ధరించాలంటూ అధికారుల ద్వారా ప్రతిపాదనలు ప్రవేశపెడితే నెలలుగా స్థాయీ సంఘంలో నాన్చారు. చివరకు మునుపెన్నడూలేని రీతిలో ఆ విషయంలో తగిన నిర్ణయం తీసుకోలేక స్థాయీ సంఘం సభ్యులు చేతులెత్తేశారు. వాటిని కౌన్సిల్ ముందుకు తెచ్చి పాతకథను పునరావృతం చేస్తూ నాన్చుడు ధోరణి చూపుతున్నారు. ఆయా ప్రతిపాదిత అంశాల వాయిదాల వెనుక కొందరు సభ్యుల సొంత ప్రయోజనాలు, ఆసక్తి ఉన్నట్లు ఆరోపణలు ఉండగా, పలువురు ప్రజాప్రతినిధుల ఒత్తిడి సైతం ఉన్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగానే నెలలుగా ఆయా ప్రతిపాదనలు ఆమోదించకుండా వాయిదాలతో సరిపెడుతున్నారు. తాజాగా 9వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో కీలకమైన అంశాలతో పాటు, కమిషనర్ ప్రవేశపెట్టిన ప్రతిపాదనల విషయంలోనూ పాలకులు అదేతీరును ప్రదర్శించారు. ముఖ్యమైన, అత్యవసరమైన, అతి కీలకమైన ప్రతిపాదనలను 88కె కింద కౌన్సిల్ ముందుకు ఏ సమయంలోనైనా తీసుకొచ్చేందుకు కమిషనర్‌కు అధికారముంది. అదే రీతిన మొన్నటి సమావేశంలో పలు ప్రతిపాదనలను ఆయన కౌన్సిల్ ముందుకు తెచ్చి తగిన నిర్ణయం తీసుకోవాలని సభ్యులను కోరారు. వాటిని కనీసంగా పరిశీలించకుండా ఏకపక్షంగా వాయిదా వేసి చర్చకు రాకుండా పాలకులు అడ్డుకున్నారు. కీలకమైన ప్రతిపాదనలు ఉన్నందున ఆమోదించాలని కమిషనర్ పాలకులను అభ్యర్థించినా వారు పెడచెవిన పెట్టడమే కాక, వాటిని ప్రస్తుతం సమావేశంలో చర్చించవద్దని తనకు చెప్పాల్సిన వారు చెప్పారంటూ మేయర్ అసలు విషయాన్ని సభలో కుండబద్దలు కొట్టారు. ఇలా కొందరు ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో సభలోకి ప్రతిపాదనలు తెచ్చి ఆమోదించుకుంటుండగా, అధికారుల ముఖ్య ప్రతిపాదనలకు మాత్రం విలువలేకుండా చేస్తున్నారు. ఫలితంగా అత్యవసర నిర్ణయాలు అమలు కాకుండా పోతున్నాయి.

కమిషనర్ ప్రతిపాదనలకు కీలకం కాదా?

✪ నగరంలోని వివిధ భవనాల నిర్మాణం, పాతభవనాల వ్యర్థాలను ఇష్టానుసారంగా రహదార్లపక్కన పడేయకుండా వాటిని మరోరూపంలో ఉపయోగంలోకి తెచ్చేందుకు అనువైన పథకాన్ని విజయవాడలో అమల్లోకి తెచ్చేలా కమిషనర్ ప్రతిపాదన తెచ్చారు. బీఓటీ విధానంలో ప్రాజెక్టును చేపట్టేందుకు 3.5 ఎకరాల స్థలం లీజుపద్ధతిన అవసరం అంటూ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చేసిన సూచనల ఆధారంగా దీనిని కౌన్సిల్ ముందుకు ప్రవేశపెట్టారు. కనీసంగా పరిశీలించకుండా సభ్యులు పక్కనపెట్టేశారు.

✪ విద్యాధరపురం కబేళా ప్రాంతంలో నగరపాలక సంస్థకు చెందిన 0.92 ఎకరాల స్థలాన్ని ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం కేటాయించేందుకు అనువైన నిర్ణయం తీసుకోవాలంటూ చేసిన ప్రతిపాదనను సైతం చర్చకు తేకుండానే సభను వాయిదా వేశారు.

✪ మరోవైపు అత్యంత కీలకంగా నగరపాలక సంస్థలోని 443 గ్రూపులకు చెందిన 2984 మంది డ్వాక్రా, సీఎంఈవై పారిశుద్ధ్య కార్మికులను ఒప్పంద విధానంలో కొనసాగింపునకు కౌన్సిల్ తీర్మానం తప్పనిసరి. ఇక వారికి నెలవారీ వేతనంగా కింద సొమ్ములు చెల్లించాలన్నా, కౌన్సిల్ నుంచి ముందస్తు ఆమోదం అవసరం. ఈ స్థితిలో వారిని కొనసాగించడం, వారికి చెల్లించాల్సిన రూ.10.5 కోట్లు వేతనపు సొమ్ము మంజూరు చేయడం ద్వారా డివిజన్లలో పారిశుద్ధ్య పనులకు విఘాతం కలగకుండా ఉండేలా ఆమోదం కోసం కమిషనర్ సభముందుకు తెచ్చిన ప్రతిపాదనను పాలకులు అడ్డుకున్నారు.

✪ కేంద్రం ప్రవేశపెట్టిన అమృత్ పథకం కిందట నగరంలో మౌలిక వసతుల కల్పనకు రూ.39.88 కోట్ల నిధులు మంజూరు చేయగా, అందులోకి అత్యధిక వాటా సొమ్ము రూ.17.23 కోట్లను నగరపాలక సంస్థ భరించలేని స్థితిలో ఉందని, మొత్తం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా గతంలో తీర్మానం ఆమోదించారు. స్పందించిన ప్రభుత్వం సంబంధిత వాటా సొమ్ము రూ.17.23 కోట్లను 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వినియోగించుకోవాలంటూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో కౌన్సిల్ ఆమోదం అనంతరం తగిన మౌలిక వసతుల కల్పనకు నిధులను వినియోగించేందుకు కౌన్సిల్లో తీర్మానం ఆమోదించాల్సి ఉంది. అదే విషయాన్ని కమిషనర్ సభలో గుర్తుచేసినా పాలకులు కనీసం పట్టించుకోలేదు.

వాళ్లు చెపితే సరే!

✪ పాలఫ్యాక్టరీ సమీపంలోని కొండ ప్రాంతంలోని స్థలాన్ని నగరంలోని ప్రజా ప్రతినిధి ఒకరు చెప్పారంటూ ఓ సంఘానికి అప్పగించేలా గత కౌన్సిల్లో తీర్మానం ఆమోదించారు. సింగ్‌నగర్, రామకృష్ణాపురం పరిధిలోని కరకట్ట, పైవంతెన కిందఉన్న వివిధ స్థలాలను నగరంలోని మరో ప్రజాప్రతినిధి ప్రతిపాదించారంటూ పలు సంఘాలు, ఎన్‌జీవోలకు కేటాయించారు. ఆయా ప్రతిపాదనలకు కౌన్సిల్లో ఇసుమంత కూడా చర్చలేకుండానే ఆమోదించేశారు.

✪ మొన్నటి కౌన్సిల్లో నగరంలోని 500 చదరపు గజాల విలువైన స్థలాన్ని మరో ఆధ్యాత్మిక సంఘానికి అంటూ నామమాత్రపు ధరకు కేటాయించారు. ఆయా ప్రతిపాదన విషయంలో విపక్షాలు స్వల్పంగా అభ్యంతరం చెప్పినా, నగరంలోని ఓ ప్రజాప్రతినిధి ఆమోదించమని చెప్పారంటూ తీర్మానం చేసేశారు.

✪ ఓ ప్రజాప్రతినిధి చెప్పారంటూ గతంలో అనేక ప్రతిపాదనల ఆమోదించేశారు. ప్రతీ కౌన్సిల్ సమావేశపు అజెండా విషయంలో కూడా ముందు రోజు కొందరు ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రతిపాదిత అంశాలపై చర్చించి వారి సూచనలు, సలహాల పైనే పాలకులు ఆధారపడుతూ తీర్మానాలు చేస్తున్నారు తప్ప సొంతగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. ఈ స్థితిలోనే ప్రస్తుతం ముఖ్యమైన ప్రతిపాదన అంటూ కమిషనర్ సభ ముందుకు తెచ్చిన వాటిని సైతం చర్చించకుండా పక్కకునెట్టేశారు.

రైతుబజార్లలో డిజిటల్ ధరల బోర్డులు ఏర్పాటు చేయాలి

కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూరగాయల ధరల్లో తేడాలు రాకుండా జిల్లాలోని అన్ని రైతుబజార్లలో డిజిటల్ ధరల బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు, తూకాల్లో మోసాలను నివారించడానికి ఎలక్ట్రానిక్ కాటాల వినియోగానికి చర్యలు తీసుకున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని స్వరాజ్యమైదాన్ రైతుబజారులో నూతనంగా ఏర్పాటు చేసిన డిజటల్ ధరల బోర్డును కలెక్టరు ఆదివారం పరిశీలించారు. ఎలక్ట్రానిక్ కాటాలను దుకాణదారులకు వాయిదాల చెల్లింపు విధానంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుబజారులో తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు తదితరాలపై ఆరా తీశారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా ఉన్న స్వరాజ్య మైదాన్ రైతబజారులో ఒక బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ విక్రయాలను నిర్వహించుకునే రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను ఇప్పించేలా చూడాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఎం రాజాబాబు, ఎస్ఎంఏ వెంకటేశ్వరరావు, ఈఓ ఎం.శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టరు లక్ష్మీకాంతం

21 టన్నుల ఉల్లిపాయలు రాక : కర్నూలు నుంచి 475 బస్తాల (21 టన్నుల) ఉల్లిపాయలు ఆదివారం రాగా, వీటిని నగరంలోని 5 రైతుబజార్లకు పంపిణీ చేశారు. స్వరాజ్యమైదాన్ రైతుబజారుకు 200 బస్తాలు, పటమటకు 195, భవానీపురానికి 30, పాయకాపురం, అజిత్‌సింగ్‌నగరు రైతుబజార్లకు 25 బస్తాల చొప్పున సరఫరా చేశారు. ఈ క్రమంలో రైతు బజార్లలోని పలు దుకాణాల్లో ఉల్లి పాయలు లభ్యం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. స్వరాజ్యమైదాన్ రైతుబజారు పరిశీలనకు వచ్చిన కలెక్టరు ఉల్లి విక్రయాలు, సరకు రాకపై ఆరా తీశారు. అదే సమయంలో లారీలో ఉల్లిపాయలు దిగుమతి అవుతున్న వైనాన్ని కలెక్టరు పరిశీలించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 78, రిటైల్ ధర - 92, చికెన్ విత్ స్కిన్ -129 చికెన్ స్కిన్‌లెస్ - 152

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 81, 88, 98, చికెన్ విత్ స్కిన్- 156, చికెన్ స్కిన్‌లెస్- 166

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.55 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

గన్నవరం

'మంత్రి వ్యాఖ్యలు సరికావు'

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : నంద్యాల ఉపఎన్నిక నేపథ్యంలో వైకాపా మహిళానేత రోజాపై రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని గన్నవరం నియోజకవర్గ మహిళా నేతలు పేర్కొన్నారు. ఆదివారం వైకాపా నియోజకవర్గ బాధ్యుడు డా.దుట్టా రామచంద్రరావు ఇంట్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి, కార్యదర్శి పత్తిపాటి అరుణ కుమారి, కొమరవోలు గంగాభవాని, నీలం స్వరూపరాణి, బేతాళ ప్రమీలారాణి తదితరులు తెదేపా నేతల ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వ్యాఖ్యలు సరికావని పేర్కొన్నారు.

ఫాదర్ ఆనంద్‌కు గురుపట్టాభిషేకం



మోట్రు ఆనంద్ గురు పట్టాభిషేకం

కేసరపల్లి(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన రెవరెండ్ ఫాదర్ మోట్రు ఆనంద్‌కు గురుపట్టాభిషేకం చేశారు. ఆదివారం తొలి దివ్యబలిపూజ చేశారు. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు.. పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యబలిపూజలో రెవరెండ్ ఫాదర్ పీకే జోసఫ్, ఫాదర్ రత్నాకర్, ఫాదర్ డేవిడ్‌రాజు, ఫాదర్ దూసి రవిశేఖర్, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గంలో స్థానం

అల్లాపురం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యదర్శిగా గన్నవరం మండలం అల్లాపురం గ్రామ కార్యనిర్వహణాధికారి గంటా సాయిబాబు ఎంపికయ్యారు. ఇటీవల సంఘ కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీని శనివారం నిర్వహించిన సమావేశంలో భర్తీ చేశారు. సాయిబాబును ప్రచార కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సర్పంచి అనగాని రవి, ప్రముఖులు వెంకన్నబాబు, మండల ఈవోపీఆర్డీ జాన్సన్ తదితరులు సాయిబాబుకు అభినందనలు తెలిపారు.



గంటా సాయిబాబు

అవయవ దానంతో పునర్జన్మ!

నూజివీడు, న్యూస్‌టుడే : ఓ వ్యక్తి మరణించినా.. అవయవ దానంతో మళ్లీ జీవించవచ్చని స్వచ్ఛాంధ్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు అన్నారు. అవయవదాన దినోత్సవం సందర్భంగా ఆదివారం నూజివీడు ట్రిపుల్‌ఐటీలో నూజివీడు రోటరీ క్లబ్, ఆర్జీయూకేటీ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంచాలకులు ఆచార్య వీరంకి వెంకటదాసు అధ్యక్షత వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ.. అవయవ దానం ఎవరు చేయవచ్చు, ఎలాంటివి ఇవ్వొచ్చు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బ్రెయిన్ డెడ్(మెదడు మరణం) గురించి వివరించారు. ఈ పరిస్థితుల్లో ఆ వ్యక్తి శరీర భాగాలను ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరో వ్యక్తికి అమర్చ వచ్చన్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, కార్నియాస్, చర్మం వంటి వాటిని వినియోగించవచ్చని చెప్పారు. నేత్రదానం చేయవచ్చన్నారు. రెండింటిలో ఒక కిడ్నీ దానం చేసినా ఏమీ కాదని చెప్పారు. అవయవాల క్రయ, విక్రయాలు నిషిద్ధమని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ఇవ్వొచ్చని వివరించారు. వెంకటదాసు మాట్లాడుతూ.. అవయవ దానంలో ఉన్న అపోహలు, ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

గన్నవరంలో సినిమాలు

శాంతి : లై **శ్రీ వెంకటేశ్వర :** నేనే రాజు, నేనే మంత్రి

జంక్షన్‌లో : కె.ఎస్.టాకీసు: లై **కృష్ణా:** నేనే రాజు, నేనే మంత్రి

అటు అభివృద్ధి.. ఇటు అధోగతి

- పంచాయతీ పరిధిలో పాతపాడు
- కార్పొరేషన్ పరిధిలో కుందావారికండ్రిక

ఒకే రోడ్డు.. రెండు పక్క పక్కనే ఉన్న ప్రాంతాలు. ఒకవైపు పాతపాడు.. మరోవైపు కుందావారి కండ్రిక. గత పదేళ్లల్లో కుందావారి కండ్రిక అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. ఇదే సమయంలో పాతపాడు అలాగే ఉంది. పంచాయతీ నుంచి కార్పొరేషన్‌లో విలీనమైన కుందావారి కండ్రికకు మహర్దశ పట్టింది. పాతపాడులో సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

ఆది నుంచి వెనుకబాటే..

పాతపాడు గ్రామంలో 9వేల మంది నివాసం ఉంటున్నారు. ఈ గ్రామం ఆది నుంచి సమస్యలతో సతమతమవుతూనే ఉంది. పంచాయతీకి వచ్చే ఆదాయం తక్కువ కావడంతో.. పంచాయతీ రాజ్ నుంచి ఎలాంటి సహకారం లభించడం లేదు. ఫలితంగా రహదారుల్లో దాదాపు చాలా వరకు మట్టిరోడ్లుగానే ఉన్నాయి. ప్రధాన రహదారుల్లో కచ్చా డ్రెయిన్లు మినహా, సీసీ డ్రెయిన్ల నిర్మాణం జరగలేదు. ఇక మంచినీటి జలాశయం నిర్మించి ఏళ్లు గడిచిపోవడంతో కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. పక్కనే కార్పొరేషన్ పరిధిలో కృష్ణానది నీరు అందుతుంటే, పాతపాడుకు చెరువు నీరే గతయ్యాయి. ఏటా వర్షాకాలంలో వర్షాలు పడినప్పుడు వ్యాధులు ప్రబలుతూనే ఉన్నాయి. ఆది నుంచి అభివృద్ధిలో వెనుకపడి ఉంటోంది. సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పాతపాడు గ్రామస్థులు కోరుతున్నారు.



పాతపాడు గ్రామంలోని ఏ రోడ్డు చూసినా మట్టి రహదారులే



కుందావారి కండ్రికలో సీసీ రహదారి



పాతపాడులోని ఇంకా కచ్చా డ్రెయిన్లే



కుందావారి కండ్రికలోని సీసీ డ్రెయిన్లు

అభివృద్ధి పథంలో పయనిస్తూ...

కుందావారి కండ్రిక గ్రామంలో 2వేలు మంది నివాసం ఉంటున్నారు. 1983లోనే గ్రామ పంచాయతీ నుంచి కార్పొరేషన్‌లోకి విలీనం అయ్యింది. 59వ డివిజన్‌గా రూపాంతరం చెందింది. 1994 నుంచి ఇక్కడి వారికి పన్నులు పడుతున్నాయి. నివాసాల నడుమ సీసీ డ్రెయిన్లు, రహదారుల నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. అక్కడి గ్రామంలోకి అడుగు పెట్టిన వెంటనే ప్రధాన రహదారి అందరినీ ఆకట్టుకుంటుంది. ఏ రోడ్డు చూసినా పరిశుభ్రంగా కనిపిస్తుంది. చెత్త సేకరణ నుంచి సైడు కాల్వలు తీసే వరకు పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారు. మూడేళ్లలో జలాశయం నిర్మించి, ఇక్కడి ప్రజల దాహార్తిని తీర్చారు.

- న్యూస్‌టుడే, పాతపాడు (విజయవాడ గ్రామీణ)

పేదరికం విద్యకు అడ్డుకారాదు



విద్యార్థులతో స్రవంతి సభ్యులు, ప్రముఖులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : విద్యార్థుల్లోని ప్రతిభను సానబట్టే చదువులు పొందడానికి వారి తల్లిదండ్రుల పేదరికం అడ్డుకాకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు స్రవంతి ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు వీరమాచనేని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 51మంది విద్యార్థులకు ఉన్నతవిద్య కోసం రూ.2,68,000 విలువైన ఉపకార వేతనాలు అందించారు. మిత్రులు, సన్నిహితులు, ట్రస్టు సభ్యుల సహాయంతో విద్యాసంబంధ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు పేదలకు స్వయంఉపాధి కోసం తోపుడుబళ్లు, మరో నలుగురికి బడ్డీకొట్లు అందించారు. కార్యక్రమంలో ట్రస్టు గౌరవాధ్యక్షులు తుమ్మల చిట్టియ్య, గ్రామప్రముఖులు పుట్టగుంట సతీష్ కుమార్, వీరమాచనేని రామబ్రహ్మం, మూల్పూరి సురేంద్ర, కలపాల రంగారావు, అక్కినేని ఫణీంద్ర, వీరమాచనేని శ్రీదేవి, అనకాల మాల్యాద్రి, పాలడుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు పరిహారం



కార్మికులకు పరిహారం అందిస్తున్న కార్మికసంఘం నేతలు

దావాజీగూడెం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మిక సంఘం నిధుల నుంచి వివిధ పథకాల కింద నలుగురు కార్మికుల కుటుంబాలకు దావాజీగూడెంలో ఆదివారం రూ.1.10లక్షల పరిహారం అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిలువూరు సాల్మన్‌రాజు భార్యకు రూ.50వేలు, తిరువీధి అశోక్ భార్య ప్రసూతి ఖర్చులకు రూ.20వేలు, తిరువీధి చంద్రయ్య, కోటా లక్ష్మయ్య కుమార్తెల ప్రసూతి ఖర్చులకు రూ.20వేల చొప్పున అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎం.ఎన్.బ్రహ్మచారి, బడుగు మరియదాసు, అప్పారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త టాక్సీపాలసీని ఆపివేయాలి

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : ఏకవాహన యజమానులకు తీవ్ర నష్టం కలిగించి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే కొత్త టాక్సీ పాలసీని ఆపివేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పోలినాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం గన్నవరం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టాక్సీ కార్మికుల పట్ల ప్రభుత్వాల వైఖరిని ఖండించారు. కొత్త విధానం వల్ల లక్షలాది టాక్సీ కార్మికులు రోడ్డున పడతారని వివరించారు. ప్రస్తుతం ఈ రంగంలో ఒకే వాహనం కొనుక్కొని దాన్నే నడుపుతూ ఉపాధిపొందుతున్న కుటుంబాలు అనేకం ఉన్నాయన్నారు. వారందరి సంక్షేమాన్నీ దృష్టిలో ఉంచుకొని నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. గన్నవరం డివిజను అధ్యక్షుడు రాజు, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం

ఉపాధి నిధులతో భవనాల నిర్మాణం

ఎ.సీతారాంపురం (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించుకునేందుకు మంచి అవకాశం లభించిందని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని, భవనాలు అవసాన



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

దశకు చేరిన పంచాయతీల్లో కొత్త భవనాలు నిర్మింపజేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎ.సీతారాంపురంలో రూ.13 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆదివారం ఆయన ఆయన ప్రారంభించారు. స్థానిక నాయకులు, అధికారులతో సమావేశమైయ్యారు. సామాజిక పింఛన్లు, సిమెంట్ రహదారుల అభివృద్ధిపై సమీక్షించారు. కార్యక్రమంలో సర్పంచి కడగల శ్రీనివాసరావు, ఎంపీపీ తుమ్మల కోమలి, ఎంపీడీవో కేశవరెడ్డి, విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, తెదేపా మండల కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు, చొదిమెళ్ల దానియేలు, సర్పంచులు కలపాల భీమయ్య, కురిమిని శ్రీనివాసరావు, ఊబా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గంగానమ్మకు మహిళల పూజలు

సందడిగా గంగానమ్మ సంబరం

పెరికీడు (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : పెరికీడులో శ్రీగంగానమ్మ ఆలయాన్ని పునర్నిర్మించిన తర్వాత ఆదివారం తొలి సంబరాన్ని సందడిగా నిర్వహించారు. గ్రామ కూడలిలోని వేపచెట్టు వద్ద వైకాపా జిల్లా కార్యదర్శి నక్కా గాంధీ కొబ్బరికాయ కొట్టి సంబరాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి పట్టుచీర అలంకరించారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, యువకులు డప్పు వాయిద్యాల నడుమ పోతుని ఊరేగించారు. వర్షాలు సమృద్ధిగా కురిపించి రైతుల్ని ఆదుకోవాలంటూ వేడుకున్నారు. కమిటీ అధ్యక్షుడు పుట్టి నాగరాజు, కార్యదర్శి నక్కా పవన్, స్థలదాత పిన్నమనేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచి తవ్వా మూర్తి, కమిటీ సభ్యులు సోమయ్య, బాబు, వేణు, కోటేశ్వరరావు, కృష్ణారావు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆ దారిలో నరకయాతనే..!

మండలంలో పెద్దఆవుటపల్లి నుంచి ఉంగుటూరు వచ్చే జిల్లా పరిషత్తు రహదారి పూర్తిగా శిథిలమైంది. పెద్దపెద్ద గోతులు పడ్డాయి. కనీసం నడవటానికి సైతం వీలు లేదు. నరకయాతన అనుభవిస్తున్నారు. సుమారు 15ఏళ్ల క్రితం ఈ దారిలో రబ్బీసు పోశారు. తర్వాత ఇప్పటికీ ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదు. చిన్నపాటి వర్షం పడితే చిత్తడిగా మారుతోంది. గోతుల్లో నీరు నిల్వ ఉంటున్నాయి. వాటి లోతు తెలియక ద్విచక్ర వాహనాలు అదుపుతప్పుతున్నాయి. పెద్దఆవుటపల్లి, తుట్టగుంట, ఆత్కూరు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే ఇదే దగ్గరదారి. ఇది శిథిలమవడంతో... ఆయా గ్రామాల ప్రజలు తేలప్రోలు మీదుగా 10 కిలోమీటర్లు ప్రయాణించి మండలానికి వస్తున్నారు. తమ పొలాల్లోని పంటలకు ఎరువులు వేయాలంటే రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఉంగుటూరు



అధ్వానంగా పెద్దఆవుటపల్లి - ఉంగుటూరు రహదారి

పూడిక తీశారు.. పక్కనే పోశారు..!

ఉంగుటూరు: తేలప్రోలు-ఉయ్యూరు ఆర్‌అండ్‌బీ రహదారిలోని ఉంగుటూరు సెంటర్‌లో ఉన్న మట్టి గుట్టలు ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా మారాయి. నెల రోజుల క్రితం మురుగు కాలువల్లో పూడిక తీశారు. వ్యర్థాలను రహదారి పక్కనే పడేశారు. ట్రాక్టరులోకి ఎత్తి దూరంగా పడేయాల్సి ఉంది. కానీ అక్కడే ఉంచడం వల్ల ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి మట్టి కరిగి రోడ్డుపైకి వస్తున్నాయి. ద్విచక్రవాహనాలు జారి చోదకులు కింద పడుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో గాయపడిన వారు ఉన్నారు. కూడలిలో వ్యాపారుల వద్దకు వచ్చిన వారు ద్విచక్రవాహనాలు నిలుపుతున్నారు. మరోవైపు మట్టిగుట్టలు అడ్డంగా ఉండటం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. బస్సులు, లారీలు ఎదురెదురుగా వస్తున్నప్పుడు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



రహదారిపై మట్టి గుట్టలు

తొలగించే ఏర్పాటు చేస్తాం

ఉంగుటూరు సెంటర్‌లో రోడ్డుపైనే మట్టి ఉన్న విషయం ఇప్పటి వరకు మాకు తెలియదు. ఈ విషయం మురుగునీటి పారుదల శాఖ అధికారులకు చెప్పి వెంటనే తొలగించే ఏర్పాటు చేస్తాం. వారు తొలగించకపోతే తమ శాఖ ద్వారానైనా తొలగిస్తాం. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

- శివశంకర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

వీరవల్లి ఎస్సై బదిలీ

వీరవల్లి (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం): వీరవల్లి ఎస్సై పెద్దింటి మురళీకృష్ణ బదిలీ అయ్యారు. దాదాపు రెండేళ్ల క్రితం ఇక్కడ బాధ్యతలు చేపట్టిన ఈయన్ని జిల్లా పోలీసు ప్రత్యేక విభాగం(ఎస్‌బీ)కు బదిలీ చేస్తూ ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు. మురళీకృష్ణ స్థానంలో వీరవల్లి ఎస్సైగా ఇంకా ఎవరిని నియమించలేదు. నూజివీడు సబ్ డివిజన్‌లో కీలక కేసులకు సంబంధించిన దర్యాప్తులో మురళీకృష్ణ సేవలందించారు. వ్యక్తిగత కారణాల వల్ల లూప్‌లైన్‌కు వెళ్లాలని నిర్ణయించుకుని బదిలీ కోసం ఈయనే దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

మహిళ వైద్య ఖర్చులకు చేయూత


మల్లవల్లి (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.66,330 ఆర్థిక సాయం మంజూరైంది. కొత్తమల్లవల్లికి చెందిన అమీరున్నాబీ నడీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చికిత్స కోసం విజయవాడలో ఓ ప్రైవేటు ఆసుపత్రికు వెళ్లగా భారీగా ఖర్చువుతుందని చెప్పారు. ఆర్థిక స్థోమత లేని ఈమె స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఆశ్రయించింది. స్పందించిన ఆయన సీఎం సహాయ నిధి నుంచి ఎల్వోసీ మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను ఆదివారం మాజీ సర్పంచి వణుకూరి జోజి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జాన్‌బాషా, నీటి సంఘం అధ్యక్షుడు తూము కొండయ్య, జన్మభూమి కమిటీ సభ్యురాలు నాగమణి అమీరున్నాబీ నివాసానికి వెళ్లి అందజేశారు.

'కృష్ణాడెల్టా పర్యటనకు రండి'

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం: పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులపై రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు సూచించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో గత మూడేళ్లుగా పట్టిసీమ నుంచి వచ్చిన గోదావరి జలాలే కృష్ణాడెల్టాకు ఆదరవుగా మారాయన్నారు. పదేపదే పట్టిసీమ గురించి వ్యతిరేక ప్రచారం చేస్తున్న ఉండవల్లి.. ఒక్కసారి కృష్ణా డెల్టా పర్యటనకు రావాలని చలసాని ఆదివారం బహిరంగ లేఖ ద్వారా ఆహ్వానించారు. రికార్డు స్థాయిలో ఈ ఏడాది ఖరీఫ్‌కు జూన్‌లో సాగు నీరిచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని, పట్టిసీమ వల్లే ఇది సాధ్యమైందన్నారు. పథకం లేకుంటే పొలాలను బీడుగా పెట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొనేవని పేర్కొన్నారు. పట్టిసీమ దండగో, పండగో ఇప్పటికిప్పుడు కృష్ణాడెల్టాలో పర్యటిస్తే అరుణ్‌కుమార్ సహా ఎవరికైనా కనువిప్పు కల్గుతుందన్నారు. ప్రతికూల వాతావరణం వలన చివరి భూములకు నీరందించడం కొంత కష్టంగా మారిందని, ఇప్పటివరకు 30 టీఎంసీల గోదావరి జలాలు ప్రకాశం బ్యారేజ్‌కు చేరాయని, 80 శాతానికి పైగా నాట్లు పూర్తయ్యాయన్నారు.



రైతులతో మాట్లాడుతున్న చలసాని



- డ్వాక్రా మహిళలకు రుణాల పెంపు
- రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం
- స్త్రీ నిధి ద్వారా చెల్లింపులు

నిరుపేద మహిళలకు మరింత ఆర్థిక చేయూత ఇచ్చేందుకు స్త్రీ నిధి సహకార ఆర్థిక సంస్థ రుణాలను ఎక్కువ మొత్తంలో ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘంలోని సభ్యులు అందరితో పాటు వ్యక్తిగతంగా సభ్యులకు ఇచ్చే రుణ మొత్తాన్ని పెంచింది. ఈ చర్యతో మహిళలు కుటుంబ అవసరాలు, ఇతర ఖర్చులకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేకుండా పోతుంది.

వనితా అందుకో..

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

స్త్రీ నిధి నుంచి వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు ఎస్‌హెచ్‌జీ సభ్యురాలికి అత్యధికంగా రూ.25 వేలు వ్యక్తిగతంగా, ఎస్‌హెచ్‌జీ సంఘానికి రూ.1.50 లక్షల వరకు స్త్రీ నిధి ఇస్తుంది. అయితే ఈ మొత్తంతో నిరుపేదల అవసరాలు తీరకపోవటంతో ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీలకు అప్పులు చేసి వాటిని తీర్చే క్రమంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వంతో పాటు స్త్రీ నిధి ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీంతో ఎస్‌హెచ్‌జీ సభ్యురాలికి వ్యక్తిగతంగా రూ.లక్ష వరకు రుణం ఇచ్చేందుకు స్త్రీ నిధి నిర్ణయించింది. యూనిట్ విలువ ఆధారంగా రూ.లక్ష లోపు రుణం మంజూరు చేస్తుంది. ఎస్‌హెచ్‌జీలోని సభ్యులు ఉమ్మడిగా కూడా రూ.4 లక్షల వరకు గరిష్ఠంగా రుణం మంజూరు చేస్తారు. గతంలో సభ్యులు ఆరుగురు మాత్రమే రుణం తీసుకోవాలనే నిబంధనను సవరించి పది నుంచి 12 మంది సభ్యులు కలిపి తీసుకోవటానికి కూడా అవకాశం కల్పించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో గుంటూరు జిల్లాలో స్త్రీ నిధి ద్వారా రూ.108.90 కోట్లు, కృష్ణా జిల్లాలో రూ.88.75 కోట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించింది. రాజధాని జిల్లాలు కావటంతో ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని స్త్రీ నిధి లక్ష్యానికి మించి రుణాలు ఇచ్చేందుకు వెనుకాడటం లేదు. ఈ నెల 9వ తేదీ వరకు గుంటూరు జిల్లాలో రూ.38.79 కోట్ల రుణ లక్ష్యానికి ఏకంగా రూ.50.48 కోట్ల రుణాలను, కృష్ణా జిల్లాలో రూ.31.61 కోట్లకు గాను రూ.32.89 కోట్లను పంపిణీ చేయటం విశేషం. బ్యాంకు అనుబంధ పథకంలో రెండు జిల్లాల్లో రూ.800 కోట్ల రుణాలను ఎస్‌హెచ్‌జీ సంఘాలకు ఇవ్వాలని రుణ ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించింది. అయితే కొన్ని చోట్ల రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్త్రీ నిధి వడ్డీ లేని రుణాలను ఎస్‌హెచ్‌జీ సంఘాలు, మహిళలకు పంపిణీ చేస్తుండటంతో ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందుతున్నారు.

జీవనోపాధి యూనిట్లతో ఆదాయం పెంపు

ఎస్‌హెచ్‌జీ మహిళలకు గతంలో రూ.25 వేల వరకు మాత్రమే రుణం ఇవ్వటంతో ఏదైనా యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవటానికి ఇబ్బంది పడేవారు. రూ.25 వేలతో కిరాణా, జనరల్ స్టోర్స్ వంటివి పెట్టుకునేవారు. ఎక్కువ మంది వాటిని కూడా ఏర్పాటు చేయకుండా కుటుంబ అవసరాలకు వాడుకోవటం జరుగుతుంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని స్త్రీ నిధి ఎస్‌హెచ్‌జీ మహిళ వ్యక్తిగతంగా రుణం తీసుకోవటానికి దరఖాస్తు చేస్తే రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాన్ని విడుదల చేస్తున్నారు. తద్వారా జీవనోపాధిని కల్పించే యూనిట్లను ఏర్పాటు చేసుకోవటానికి మార్గం సుగమం అయినట్లయింది. పచ్చళ్ల తయారీ, విస్తరాకులు, గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్ల తయారీ, జిరాక్స్ మిషన్లు, పాడి గేదెల కొనుగోలు తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నెలకు రూ.8 వేల నుంచి రూ.పది వేల వరకు ఆదాయం సంపాదించేలా అవకాశాలు కల్పిస్తున్నారు. సంఘం తరపున యూనిట్లు ఏర్పాటు చేసుకోవటానికి రూ.4 లక్షల వరకు రుణాలను మంజూరు చేయటంతో ఉమ్మడిగా కార్యక్రమాలు చేస్తున్నారు. వడ్డీ లేని రుణాలను ఇవ్వటంతో మహిళలకు ఆసరా లభించినట్లయింది. తీసుకున్న రుణాల్లోనూ 95 శాతం రికవరీ చేస్తుండటంతో స్త్రీ నిధి కూడా విరివిగా రుణాలను అందజేస్తుందని గుంటూరు జిల్లా స్త్రీ నిధి ఏజీఎం ఛార్లెస్ హర్షవర్ధన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రికవరీలను 100 శాతం చేసినట్లయితే భారీ మొత్తంలో రుణాలు విడుదల చేస్తారని వివరించారు.



మంగళగిరి నృసింహుడికి పూజలు చేసేందుకు వస్తున్న డీజీపీ సాంబశివరావు దంపతులు

నృసింహుడి సేవలో డీజీపీ దంపతులు

గ్రామీణమంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు సతీసమేతంగా మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు తలపాగా కట్టి డీజీపీని ఆలయంలోకి తీసుకెళ్లారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీకృష్ణదేవరాయల మండపంలో డీజీపీ దంపతులను అర్చకస్వాములు ఆశీర్వదించారు. ఆలయ ఈవో మండెపూడి పానకాలరావు, పాలకమండలి సభ్యులు డీజీపీకి జ్ఞాపికను అందజేశారు.

కార్మిక ఉద్యమాల్లో ఏఐటీయూసీది కీలకపాత్ర

సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్



మాట్లాడుతున్న రవీంద్రనాథ్

నందిగామ, న్యూస్‌టుడే: కార్మిక ఉద్యమాల్లో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తోందని సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రావుల రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం కోస్తాంధ్ర జిల్లాల కార్మికుల శిక్షణ తరగతులు రెండో రోజు నిర్వహించారు. వీటికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జరబన నాగేశ్వరరావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్పడం మినహా చేసిందేమీ లేదన్నారు. దొడ్డి దారిన కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. యాజమాన్యాల వైఖరికి వ్యతిరేకంగా, హక్కులు సాధించుకునేందుకు కార్మికులు చేసే సమ్మెలను నిషేధించడానికి చూస్తున్నారని విమర్శించారు. కార్మికులంతా కలిసి ఐక్యంగా పోరాటం చేస్తే ప్రభుత్వాలు సైతం దిగి రాక తప్పదని చెప్పారు. పురపాలక కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.తులశేంద్ర మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చివరి వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దోపిడీ రహిత సమాజం కోసం అమర జీవులు చూపిన మార్గాల్లో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్నీడి యలమందరావు, జిల్లా కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి బండారు వెంకట్రావు, నాయకులు పర్చూరి రాజేంద్రబాబు, ఆవుల గోపీనాథ్, కిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

శనైశ్చరస్వామి ఆలయంలో దీక్షల విరమణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం దత్త దేవాలయమైన శనైశ్చరస్వామి ఆలయంలో 19రోజులుగా స్వామి దీక్ష తీసుకున్న దీక్షాధారులు ఆదివారం దీక్షల విరమణ చేశారు. దీక్షల ముగింపు సందర్భంగా శనైశ్చరస్వామి ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ రుత్వికులు నిర్వహించారు. పూజాద్రవ్యాలు ఉంచిన పట్టు చీరను హోమగుండంలో అగ్నిదేవుడికి సమర్పించడంతో పూర్ణాహుతి తంతు ముగిసింది. కార్యక్రమంలో దుర్గగుడి ఈవో సూర్యకుమారి పాల్గొన్నారు.



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఈవో సూర్యకుమారి







గుంటూరు, కృష్ణా జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ కుమారుడి నిశ్చితార్థ వేడుక గుంటూరు రింగ్‌రోడ్డులోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరిగింది. ఈసందర్భంగా కాబోయే వధూవరులు రాజ్యలక్ష్మి, నవీన్‌లను ఆశీర్వదిస్తున్న శాసనసభ సభాపతి కోడెల శివప్రసాదరావు, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, ఎంపీ రాయపాటి సాంబశివరావు

-న్యూస్‌టుడే, విద్యానగర్(గుంటూరు)



మాట్లాడుతున్న మైనార్టీ ఆర్థిక సంస్థ ఛైర్మన్ ఎండీ హిదాయత్, పక్కన లాల్‌వజీర్, విజయకుమార్ తదితరులు

మైనార్టీల అభ్యున్నతికి కృషి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, 2017-18 సంవత్సరంలో రూ.840 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ ఛైర్మన్ ఎండీ హిదాయత్ తెలిపారు. గుంటూరులోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రరాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ వృత్తుల్లో ఉచిత శిక్షణతో పాటు వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు రూ.16.80 కోట్లు కేటాయించిందని చెప్పారు. భారీ, చిన్న తరహా వాహనాల డ్రైవింగ్‌లో, డీజిల్ మెకానిజంలో శిక్షణను త్వరలో ప్రారంభించనున్నట్లు వివరించారు. ఈ శిక్షణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు www.apsmfc.com వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించాలన్న కోరికను తీర్చేందుకు విదేశీ విద్యోన్నతి పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 లక్షలు అందిస్తుందన్నారు. ముస్లిం యువతులకు వివాహ ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఇస్తున్నట్లు చెప్పారు. 19 వసతి గృహాల నిర్మాణం కోసం రూ.వంద కోట్లు, వక్ఫ్‌బోర్డుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా రూ.15 కోట్లు, సర్వే కోసం రూ.5 కోట్లు, హజ్ భవన నిర్మాణ కోసం రూ.12 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ లాల్‌వజీర్ మాట్లాడుతూ జిల్లాలో 125 మంది నిరుద్యోగ మైనార్టీ యువతకు కార్ల రుణాలను మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు 59 దరఖాస్తులు అందాయన్నారు. వాటిని పరిశీలించి అర్హులకు రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో సంస్థ జిల్లా కార్యనిర్వాహక సంచాలకుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బెజవాడ రైల్వేస్టేషన్.. జనసంద్రం

కిక్కిరిసిన రైళ్లు.. ప్రయాణికుల అవస్థలు

విజయవాడ, న్యూస్‌టుడే: వరుస సెలవుల నేపథ్యంలో విజయవాడ రైల్వేస్టేషన్ జనసంద్రంగా మారింది. మంగళవారం వరకు వరుస సెలవులు ఉండడంతో ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరు, ప్రత్యేక రైళ్లన్నీ రైళ్లు కిక్కిరిసి నడిచాయి. విజయవాడ నుంచి ఉదయం బయలుదేరు పినాకిని, రత్నాచల్, శతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, లింక్, ప్రశాంతి, యశ్వంత్‌పూర్, జన్మభూమి, కృష్ణా, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, రాత్రి హౌరా, సికింద్రాబాద్ వెళ్లే రైళ్లలో నిల్చునేందుకు కూడా చోటు దొరకకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇక రాత్రి సమయాల్లో నడుస్తున్న రైళ్లు కూడా రద్దీగా ఉన్నాయి. ముఖ్యమంగా బెంగళూరు, సికింద్రాబాద్ వెళ్లే రైళ్లకు అమాంతం డిమాండ్ పెరిగింది. దాదాపు అన్ని ప్రాంతాలకు వెళ్లే రైళ్లల్లో రిజర్వేషన్ టికెట్లన్నీ పూర్తయి భారీ వెయిటింగ్ లిస్టులు దర్శనమిస్తున్నాయి. దీంతో తత్కాల్ టికెట్లకు ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడి కౌంటరు ప్రారంభించిన నిముషాల వ్యవధిలోనే టికెట్లు పూర్తయి వెయిటింగ్ లిస్టుకు చేరుకుంటున్నాయి. రద్దీ కారణంగా రైల్వేస్టేషన్‌లోని విచారణ కేంద్రం, బుకింగ్ కౌంటర్ల వద్ద ప్రయాణికులు బారులు తీరి ఉంటున్నాయి.



ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై రద్దీ

టీటీఈల నిలువు దోపిడీ

విజయవాడ నుంచి సికింద్రాబాద్, బెంగళూరు, హౌరా వెళ్లే రైళ్లల్లో కొంత మంది యువ టీటీఈలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రిజర్వేషన్లు ఫుల్ అవడంతో రిజర్వేషన్ బోగీలో నిల్చున్నా ప్రయాణికుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎటువంటి రసీదులు ఇవ్వకుండానే డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సెలవులు, రద్దీ సమయాల్లో ఇటువంటివి అరికట్టాల్సిన రైల్వే విజిలెన్స్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో ప్రయాణికులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇక ఏసీలకు సైతం డిమాండ్ అమాంతం పెరిగింది. సికింద్రాబాద్‌కు స్లీపర్‌కు రూ.500 వరకు, ఏసీలకు వేయి రూపాయిల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు మంగళవారం వరకు ప్రత్యేక రైళ్లు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ధరల మాయాజాలం

విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీని ఆసరాగా తీసుకొని ఒకటి నుంచి 10వ నంబరు ప్లాట్ ఫారాలలోని కొందరు క్యాంటీన్, స్టాళ్ల నిర్వాహకులు ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నారు. టిఫిన్, భోజనం, బిరియానీ, కూల్‌డ్రింక్స్, టీ, కాఫీ, బిస్కెట్, పాలు, మజ్జిగ ప్యాకెట్లు తదితర ఆహార పదార్థాలను ఎమ్మార్పీపై రెట్టింపు ధరలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది.


ఉత్సవాలకు సిద్ధం చేసిన పవిత్రాలు

నెమలి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే పవిత్రోత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధానార్చకులు టి.గోపాలాచార్యులు ఆధ్వర్యంలోని రుత్విక బృందం శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలకు శ్రీకారం చుట్టింది. తొలిరోజు వేణుగోపాలస్వామి ఆలయంలో విష్వక్సేన పూజ, అఖండ దీపారాధన, దీక్షా స్వీకరణ, రక్షాబంధన్, అంకురార్పణ, వాస్తుపూజ, పవిత్రాలకు పూజలు చేశారు. ఎంపీటీసీ సభ్యుడు వి.వెంకట్రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యురాలు ఎస్.పద్మావతి, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులకు అండగా ఉంటాం



ప్రసంగిస్తున్న గఫూర్, పక్కన నూతన కార్యవర్గ సభ్యులు

సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలిలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాము అండగా ఉంటామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ గఫూర్ అన్నారు. ఆదివారం దుర్గాపురంలోని నగర కార్యాలయంలో జరిగిన సీఐటీయూకు అనుబంధంగా ఉన్న ఏ.పి.శాక్స్ రాష్ట్ర కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘ జనరల్ బాడీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చినపుడే సమస్యలు సులువుగా పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది హెచ్.ఐ.వి బాధితులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగభద్రత లేకపోవడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా ఉద్యోగుల సంఘానికి ఆయన సూచించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగుల్లోని ఉన్న అనుమానాలు తొలగించుకుని తాము పడే ఇబ్బందులపై ఐక్యతగా ఉంటూ సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జె.ఎ.సి నాయకులు కిషోర్‌కుమార్, ఏడుకొండలు, శాంతరాజు, జగదీష్, మధుసూదనరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి సంఘ ప్రతినిధులు హాజరయ్యారు.

నూతన కార్యవర్గం ఎంపిక.. అధ్యక్షునిగా జి.వీరభద్రరావు(ఏలూరు), ఉపాధ్యక్షులుగా జె.రాజేంద్రకుమార్(రేపల్లె), ప్రధాన కార్యదర్శిగా జి.లలిత(విజయవాడ), కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్.సుబ్బారావు(గుంటూరు), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.రాజశేఖర్(గన్నవరం) ఎంపికయ్యారు.

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

15న యాదవ మహాసభ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన


మాట్లాడుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పీఎంకొండయ్య, చిత్రంలో కార్యదర్శి తులసీరామ్‌యాదవ్, తదితరులు

సీతారాంపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఈనెల 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పీఎం కొండయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సీతారాంపురంలోని అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని, తద్వారా మన జాతి ఉన్నతికి కృషి చేయాలన్నారు. కార్యదర్శి వై.తులసీరామ్‌యాదవ్ మాట్లాడుతూ ఈనెల 15న ఉదయం 10 గంటలకు సీతారాంపురంలోని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ చేపట్టే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో అక్కడి ప్రజలతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. జిల్లాలోని తెంపల్లి, గన్నవరం, కేసరపల్లి, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, పటమట, రాణీగారితోట, రావిచెట్టు సెంటరు, మాచవరం, గులాబీతోట, బాబూరావుమేడ, ముత్యాలంపాడు, మధురానగర్, వన్‌టౌన్‌లోని యాదవ కల్యాణ మండపం వద్ద చేపట్టే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల వద్దకు ర్యాలీగా యాదవ నాయకులు బయల్దేరతారన్నారు. సమావేశంలో ఆలా బాలయ్యయాదవ్, తట్టి అర్జునరావుయాదవ్, పి.కొండలరావు యాదవ్, బొడ్డు రమేష్, భూపతిరావు యాదవ్, బొడ్డు రాధాకృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విజేత ఆంధ్రా బ్లూ జట్టు



విజేతల ట్రోఫీ అందుకున్న ఆంధ్రా బ్లూ జట్టుతో అతిథులు డీజీపీ సాంబశివరావు, నర్సాపురం ఎంపీ, ఏసీఏ మాజీ కార్యదర్శి డాక్టర్ గంగరాజు, ఏసీఏ కార్యదర్శి అరుణ్‌కుమార్, తదితరులు

విజయవాడ క్రీడలు, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఆంధ్రా బ్లూ జట్టు అత్యధికంగా పది పాయింట్లు సాధించి డాక్టర్ గోకరాజు గంగరాజు ట్రోఫీని కైవసం చేసుకుంది. మూలపాడులోని ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న క్వాడ్రాంగులర్ క్రికెట్ టోర్నీలో భాగంగా మూడో రోజైన ఆదివారం 361 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా బ్లూ జట్టు 87.5 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 402 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జట్టులో డి.నరేన్‌రెడ్డి 169, కరణ్ షిండే 108 పరుగులతో రాణించారు. ప్రత్యర్థి బౌలర్లు కె.సుదర్శన్ మూడు, మొహినుద్దీన్ రెండు వికెట్లు కూల్చారు. బదులుగా తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా గ్రీన్ జట్టు 28.3 ఓవర్లలో 97 పరుగులకు ఆలౌటైంది. జట్టులో కె.సుదర్శన్ 13 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. సీఆర్‌జ్ఞానేశ్వర్ 28 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు వినోద్‌నాయుడు, అబ్దుల్ హక్ చెరో మూడేసి వికెట్లు కూల్చగా.. ఉజ్వల్, కె.భీమారావు చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ముగింపు సభకు డీజీపీ ఎన్.సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవగా.. నర్సాపురం ఎంపీ, డాక్టర్ గోకరాజు గంగరాజు గౌరవ అతిథిగా హాజరై విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందించారు. కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్, డైరెక్టర్ బి.బాపూజీ, ఏసీఏ సెంట్రల్ జోన్ కార్యదర్శి కోకా రమేష్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి విప్లవ సాహిత్యం అవసరం


పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రమాసుందరి, చెంచయ్య, కృష్ణ, రివేరా

కృష్ణలంక, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలు కొనసాగినంత కాలం విప్లవ సాహిత్యం ఆవశ్యకత సమాజానికి ఎంతైనా అవసరమని విమర్శకులు సీతారాం పేర్కొన్నారు. విప్లవ రచయితల సంఘం ఆవిర్భావ దినం, చలసాని ప్రసాద్ వర్ధంతి పురస్కరించుకుని ఆదివారం విజయవాడ బుక్‌ఫెస్టివల్ గ్రంథాలయంలో విరసం ఆధ్వర్యంలో ప్రచురించిన పది పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు రమాసుందరి మాట్లాడుతూ అత్యంత సున్నితమైన అంశాలను విప్లవోద్యమ నేపథ్యంలో రచయితలు తమ కథల్లో శక్తివంతంగా చిత్రీకరించారని చెప్పారు. స్త్రీలు, అణగారిన ప్రజల జీవన సంస్కృతిని తమ కథల ద్వారా అందించారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం నెలకొన్న మత అసహనం, సామాజికవేత్తలపై జరుగుతున్న దాడులు శోచనీయమని పేర్కొన్నారు. అరసవిల్లి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో అనువాద అభాగ్యజీవులు నవలను రచయిత్రి వేములపల్లి రాధిక ఆవిష్కరించారు. విరసం సీనియర్ నాయకులు వి.చెంచయ్య, కిరణ్, యుగంధరరావు, సీఎస్సార్ ప్రసాద్, రివేరా తదితరులు పాల్గొన్నారు.

విభిన్న రూపా... వినాయక

తెనాలిలో పర్యావరణ హిత గణపతి పోటీలు ✪ సృజన చాటిన విద్యార్థులు



ఎండు ఫలాలు, దినుసుల గణపతి



కూరగాయలతో...



గాజులు, పూసలు, దండలతో...

గణనాథుడిని ఇన్ని విధాలుగా చూపించవచ్చా? అంటూ అతిథులు సైతం ఆశ్చర్యపోయేలా విద్యార్థులు తమ సృజన చాటారు. వినాయక చవితి రానున్న నేపథ్యంలో తెనాలిలో అమ్మ మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ, శ్రీలక్ష్మీ కూచిపూడి నృత్య కళా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు 'పర్యావరణ హిత గణపతి' పోటీలు నిర్వహించారు. స్థానిక గంగానమ్మపేటలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఆదివారం జరిగిన వేడుకలో తల్లిదండ్రుల సహకారంతో చిన్నారులు విభిన్న, వైవిధ్య గణపతులను ఆవిష్కరించి, చూపరులను అబ్బురపరిచారు. మట్టితో, దూదితో, పిండి, పసుపు, కూరగాయలు, చందనం, పేపర్లు, పూసలు, గాజులతో వినాయకుడిని అత్యంత ఆకర్షణీయంగా చిట్టి ఎలుక సహితంగా మలిచి ప్రశంసలు అందుకున్నారు. వినాయక చవితి సందర్భంగా ఫైబర్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువులలో, పంట కాలువలలో నిమజ్జనం చేయటం పర్యావరణానికి తీరని నష్టాన్ని కలిగిస్తున్నామని, ఇది మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవటం వంటిదని కార్యక్రమ నిర్వాహకురాలు ఎ.వెంకటలక్ష్మి చెప్పారు. పర్యావరణానికి 'పండగ' జరిగేలా అందరికీ అవగాహన కలిగించడానికి, ముఖ్యంగా చిన్నారుల ద్వారా పెద్దలలో మార్పును తీసుకురావటానికి ఈ ప్రయత్నమని వివరించారు. – న్యూస్‌టుడే, తెనాలి టౌన్



సబ్బుతో...



అలంకరణ వస్తువులతో..



కాగితంతో...



టమాట, పచ్చిమిర్చితో...



బక్కెట్‌లో...

అదుపులో సెల్లు... అనుబంధాల హరివిల్లు

వ్యసనం నుంచి బయటపడేసే మార్గాలు అనుసరణీయం

అమరావతి ఫీచర్స్, న్యూస్‌టుడే

అమెరికాకు చెందిన ట్వెంజ్ అనే పరిశోధకురాలు సెల్‌ఫోన్ వినియోగం.. మానవ సంబంధాలు అనే విషయం ప్రపంచవ్యాప్త పరిశోధన చేశారు. గడచిన రెండేళ్ల నుంచి తరాల వారీగా సమాజంలో సెల్‌ఫోన్ తెస్తున్న మార్పులపై ఆమె అధ్యయనం చేశారు. మాటల పెట్టె(సెల్‌ఫోన్) అందరికీ అతి ముఖ్యమైన పరికరంగా.. వ్యసనంగా మారిందని, విలువైన సమయాన్ని అది పాడు చేస్తుందనే విషయం ఆమె పరిశోధనలో తేలింది. ముఖ్యంగా మానవ సంబంధాల్ని..స్నేహ బంధాల్ని సెల్‌ఫోన్ తుంచేస్తుందనే విషయం పరిశోధనలో వెల్లడైంది. 2000 నుంచి 2015 మధ్య కాలంలో స్నేహితులతో సరదాగా గడుపుతూ విజ్ఞానాన్ని పరస్పరం పంచుకునే యువత సెల్‌ఫోన్ వ్యసనంతో 40 శాతం మేరకు పడిపోయారని గుర్తించారు. ఈ పరిస్థితిలో మార్పు రాకుంటే యువతరం భవిత ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె హెచ్చరికలు చేశారు.

విజయవాడకు చెందిన మల్లిక ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రా న్యూసౌత్‌వేల్స్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె ఆ దేశ ప్రభుత్వంతో పాటు మన కేంద్ర ప్రభుత్వంతో కలిసి సెల్‌ఫోన్ వినియోగం..సామాజిక బాధ్యత.. విపత్తుల నిర్వహణ అనే అంశంపై అమరావతి ప్రాంతంలోనే కొన్నాళ్ల క్రితం పరిశోధన చేశారు. విజయవాడ, గుంటూరు నగరాలతోపాటు సాధారణ పట్టణాలు, మారుమూల గ్రామాల్లో సెల్‌ఫోన్లు వినియోగించే వారిని కలిశారు. ఫోన్ వినియోగానికి సంబంధించి పలు విషయాలను రాబట్టారు. ఆమె పరిశోధనలో 92 శాతం మంది తమ వ్యక్తిగత అవసరాలు ముఖ్యంగా ఆటలు, యాప్స్, కాలక్షేపం కోసం ఫోన్‌ను వినియోగిస్తున్నారని వెల్లడైంది. విపత్తు ముంచుకొస్తుంది అప్రమత్తమవ్వండని సందేశాలిచ్చినా 82 శాతం మంది పట్టించుకోలేదు. సెల్‌ఫోన్‌తో మానవ సంబంధాలు బలోపేతమవ్వకుండా తెగిపోతున్నాయని 62 శాతం మంది సెల్లు బంధాలకే ప్రాధాన్యతనిస్తున్నారని గుర్తించారు. మాటల పెట్టె ద్వారా సామాజిక బాధ్యతను సైతం నెరవేర్చే అవకాశమున్నా ఆ దిశగా చూపు అసలు దృష్టే సారించని వారు 79 శాతం మంది ఉన్నట్లు వెల్లడించారు.

ఇలా చేస్తే బంధాలు బలోపేతం

విజయవాడ, గుంటూరు నగరాలకు చెందిన మానసిక వైద్య, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ శశికిరణ్, జి.శ్రీనివాసరావు మానవ బంధాల బలోపేతం.. సెల్‌ఫోన్ వ్యసనం నుంచి విముక్తికి పలు సూచనలు చేస్తున్నారు. అవేమంటే..

సెల్‌ఫోన్లు లేకుండా ఇంట్లో ఒకచోట కుదురుగా కూర్చోండి. సీరియస్‌గా కాకుండా సాధారణ విషయాలపై మాట్లాడుకోండి. ఇలా మాట్లాడుకోవడం ద్వారా ఒకరి భావాలు మరొకరికి తెలుస్తాయి.


గ్రంథాలయం వైపునకు నడక : రోజులో కొంత సమయం దగ్గర్లో ఉన్న గ్రంథాలయం వైపునకు పిల్లల్ని తల్లిదండ్రులు తీసుకెళ్తే పుస్తక పఠనం వారికి అలవాటుగా మారుతుంది. పుస్తకాలు చదవడం అలవాటైతే సెల్‌ఫోన్‌లో ఎక్కువ సమయం గడపడానికి ఎవ్వరూ ఇష్టపడరు. తద్వారా విజ్ఞానం పెరగడంతోపాటు బంధాల ప్రాధాన్యం తెలుస్తుంది.

సభలు, సమావేశాలు : ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు నిర్వహించే విజ్ఞాన, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సభలు..సమావేశాలకు పిల్లల్ని తీసుకెళ్లడం ఎంతో మంచిది. వీటి ద్వారా వారు కొత్త వ్యక్తుల్ని..నూతన విషయాల్ని తెలుసుకుంటారు. సమావేశానికి వచ్చిన వారిలో ప్రేరణ కలిగించే వారు కొందరుంటారు. పదిమందితో కలిసిపోవడం కూడా తెలుస్తుంది.


ధ్యానం.. ఆటపాటలు.. కౌన్సెలింగ్ : ధ్యానం.. యోగా, ఆటపాటలతో పిల్లల దృష్టిని మరల్చాలి. పెద్దలు కూడా వారి బాటలోనే నడవాలి. సెల్‌ఫోన్ వైపునకు మనసు వెళ్లకుండా నియంత్రించుకునే శక్తిని ధ్యానం.. యోగా, క్రీడలు యువతకు ఇస్తాయి. ఫోన్ వ్యసనం తీవ్రంగా ఉన్న వారిని గుర్తించి మానసిక వైద్య నిపుణుల వద్ద కౌన్సెలింగ్ అందిస్తే వారు దాన్నుంచి బయటపడతారు. కౌన్సెలింగ్‌ను చివరిదిగా తల్లిదండ్రులు తీసుకోవాలి. పెద్దలు మారి..పిల్లల్ని మానవ సంబంధాల బలోపేతం దిశగా నడిపిస్తే నేటి..రాబోయే తరాలు పరిపూర్ణ వికాసంతో పరిఢవిల్లుతాయి.

వినియోగం ఎక్కువ....

* 2011 సామాజిక ఆర్థిక గణన సర్వే ప్రకారం రెండు జిల్లాల్లో మరుగుదొడ్ల శాతం 46.7గా ఉండగా ఫోన్ల వినియోగం 56.9 శాతంగా ఉంది. ఈ లెక్క చాలు ఫోన్‌తో మనవాళ్లు ఎంతగా లీనవుతున్నారో అర్థమైపోతుంది.
* రెండు జిల్లాల్లోని సుమారు కోటి మంది జనాభాలో స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నవారు 30 లక్షలు పైబడి ఉంటే 14 నుంచి 45 ఏళ్ల వయస్సు వారిలో 75 శాతం మంది రోజులో సగటున 4 నుంచి 8 గంటలు సెల్‌ఫోన్‌తో గడుపుతున్నారు. మాటలకే పరిమితమవ్వకుండా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వీడియో గేమింగ్, వీడియోలు చూడటం, సందేశాలు పంపించడానికి రోజులో యువత వెచ్చిస్తున్న సమయం సగటున 2 నుంచి 4 గంటలు పైబడి ఉంటుంది. ఇది ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
* మీరు కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారా..? సెల్‌ఫోన్‌లో ఎక్కువ సమయం ఉంటారా.? అంటే రెండో దానికే ఎక్కువ మార్కులు వస్తున్నాయి. ఇంటివరకే కుటుంబం అదికూడా రాత్రి పడక.. తిండి వరకే. ఇక మిగిలిన సమయమంతా సెల్లుకే అంటున్నారు.







లాలాలాలో... హాయీ...

మాతృత్వం ఒకవైపు.. వృత్తి ధర్మం మరో వైపు.. నగరంలో ఉద్యోగం చేస్తున్న ప్రతి తల్లి ఎదుర్కొంటున్న సవాలు ఇది. సమాజంలో మారుతున్న జీవన ప్రమాణాలు.. ఆధునిక జీవన శైలిలో కుటుంబాన్ని నడిపేందుకు.. భార్యాభర్తలు ఇరువురూ ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి. దీంతో ఉద్యోగాలకు వెళ్లే తల్లులు తమ పిల్లల ఆలనా, పాలనా చూసుకోవడం కష్టంగా మారుతోంది. ఇటువంటి పరిస్థితిలో తల్లిదండ్రులు ఉద్యోగాలకు వెళ్లి వచ్చేంత వరకు పిల్లల సంరక్షణ, వారి బాగోగులు చూసుకునేందుకు మేమున్నామంటున్నాయి డే కేర్ సెంటర్లు. నెలల పిల్లల దగ్గర నుంచి మూడు, నాలుగేళ్లలోపు చిన్నారుల సంరక్షణ బాధ్యతలు తీసుకుంటుండడంతో ఉద్యోగాలు చేసే మహిళలు డేకేర్ సెంటర్లలో పిల్లలను చేర్పించి, ప్రశాంతంగా తమ పనులు చేసుకుంటున్నారు. రాజధాని ప్రాంతంలో ఇటీవల కాలంలో డే కేర్ సెంటర్లకు ఆదరణ పెరుగుతోంది.

– ఆటోనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే





మారుతున్న కాలానికి అనుగుణంగా డే కేర్ సెంటర్లలో కూడా అధునాతన సదుపాయాలను సమకూరుస్తున్నారు. ఏసీ గదులు, పిల్లలు నిద్ర పోవడానికి, అన్నం తినడానికి వేర్వేరు గదులు, ఆట పరికరాలు, శిక్షణ పొందిన కేర్ టేకర్లు ఉంటున్నారు. పసి పిల్లలకు అయితే ఉయ్యాలలు, ఏడాది పైన పిల్లలకు అయితే మంచాలు వేర్వేరుగా ఉంటాయి. పిల్లలను ఎంతో ఆప్యాయతతో చూసుకుంటారు. కొన్ని డే కేర్ సెంటర్లలో సీసీ కెమెరా సదుపాయాలు కూడా ఉన్నాయి. భద్రతా పరంగా కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కొత్త వారు ఎవరు వచ్చినా పిల్లలను బయటకు పంపించరు, తల్లిదండ్రులు వస్తేనే పంపిస్తారు. పిల్లలకు పెట్టాల్సిన ఆహారం, స్నాక్స్, మందులు, డైపర్స్, రెండు మూడు జతల బట్టలు ఇచ్చి రోజూ పిల్లలను దించి వెళితే చాలు, సాయంత్రం వచ్చే వరకు అంతా కేర్ టేకర్లే చూసుకుంటారు.

జోలపాట పాడుతున్న పిల్లల సంరక్షణ కేంద్రాలు ✤ రాజధాని ప్రాంతంలో పెరుగుతున్న గిరాకీ

ఉమ్మడి కుటుంబాలలో తల్లిదండ్రులు ఉద్యోగాలకు వెళ్లినా, పనుల నుంచి తిరిగి వచ్చే వరకు ఇంటి పెద్దలు పిల్లల ఆలనా, పాలనా మంచి చెడులు చూసుకుంటారు. అయితే ఇటీవల కాలంలో భార్యాభర్తలు ఉద్యోగాల కోసం ఉమ్మడి కుటుంబాలను వదిలేసి నగరంలో వేరు కాపురాలు పెడుతున్నారు. కేవలం భార్యా, భర్తలు మాత్రమే ఇంట్లో ఉండడం, ఇరువురూ ఉద్యోగాలు చేస్తుండడం, పెద్దలు తోడు ఎవరూ లేనప్పుడే పిల్లల తల్లులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీని వల్ల ఉద్యోగాలు చేసే మహిళలకు తమ పిల్లల ఆలనాపాలనా పెద్ద సమస్యగా మారింది. ప్రసూతి సెలవులను పొడిగిస్తే ఉద్యోగం పోతుందేమోనన్న భయం ఒకవైపు, పిల్లల సంరక్షణ మరోవైపు ప్రశ్నార్థకంగా మారుతోంది. కొన్ని బహుళజాతి సంస్థలు, ప్రైవేటు సంస్థలు పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా క్రెచ్‌లు ఏర్పాటు చేశాయి. తల్లులు ఎటువంటి బెంగ లేకుండా తమ పిల్లలను అక్కడ వదిలేసి, తమ పని చేసుకొని, మధ్యలో వెళ్లి చూసుకుంటూ, ఇళ్లకు వెళ్లేటప్పుడు తిరిగి తీసుకువెళ్తారు. అయితే అన్ని సంస్థల్లో ఇటువంటి సదుపాయం లేనందు వల్ల ఉద్యోగాలు చేసే తల్లులు డే కేర్ సెంటర్ల బాట పడుతున్నారు. అక్కడ అన్ని సదుపాయాలు ఉండడంతో పిల్లలను సంతోషంగా వదిలి వెళ్తున్నారు. నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ, గుంటూరులో ఉద్యోగాల నిమిత్తం ఇక్కడికి వస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. వీరిలో ఎక్కువ మంది భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగాలు చేస్తున్నారు. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా డే కేర్ సెంటర్లు కూడా అధునాతన సదుపాయాలు, హంగులతో ఏర్పాటు చేస్తున్నారు.

పిల్లల ప్రపంచం..

ఉద్యోగాలు చేసే తల్లిదండ్రులు తమ పిల్లలను డే కేర్ సెంటర్‌లో వదిలేసి వెళ్తున్నారు. పసిపిల్లలు అయితే తల్లులు మధ్యలో ఒకసారి వచ్చి పిల్లలకు పాలు ఇచ్చి వెళ్తుంటారు. మరికొందరు మధ్యాహ్నం భోజనం సమయంలో వస్తారు. తల్లిపాలు తాగని పిల్లలకు పౌడర్ పాలు పట్టించమని తల్లులు ఇచ్చి వెళితే కేర్‌టేకర్లే పిల్లలకు పాలు పడతారు. షిఫ్టులు వారీగా పనిచేసే మహిళలు ఉంటారు కాబట్టి కొందరు ఉదయాన్నే డే కేర్ సెంటర్‌లో వదిలేసి, మధ్యాహ్నం వచ్చి పిల్లలను ఇంటికి తీసుకు వెళ్లిపోతుండగా, మరికొందరు ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే వదిలేసి, రాత్రి ఇంటికి వెళ్లేటప్పుడు తీసుకువెళ్తున్నారు. తమ తల్లిదండ్రులు తిరిగి వచ్చేవరకు పిల్లలు డే కేర్ సెంటర్లలో ఉల్లాసంగా గడుపుతున్నారు. అమ్మానాన్న పక్కన లేరన్న బెంగ వీరికి లేదు. తోటి పిల్లలే వీరి ప్రపంచం. నవ్వు వచ్చినా, ఏడుపు వచ్చినా ఇదే వీరి ప్రపంచం. కేర్ టేకర్సే వీరి తల్లులు. పిల్లల బాగోగులు అన్ని వీరే చూసుకుంటారు. పిల్లలు ఏడిస్తే బుజ్జగించడం, లాలించడం, ఆడించడం, సమయానికి అన్నం తినిపించడం, నిద్రపుచ్చడం, మల, మూత్ర విసర్జనలు చేస్తే వాటిని శుభ్రం చేయడం, డైపర్స్ మార్చడం, స్నానం చేయించడం, బట్టలు వేయించడం అన్ని కేర్ టేకర్లే చూసుకుంటారు. ఆటపాటలతో రైమ్స్, శ్లోకాలు, ఆల్ఫాబెట్స్, నెంబర్స్ ఇలా.. అన్ని నేర్పిస్తారు. ప్రతి పండుగను పిల్లలతో జరుపుతారు. పిల్లలకు పోటీలు పెడతారు, బహుమతులు అందజేస్తారు. పిల్లల మానసిక వికాసానికి, ప్రజ్ఞను పెంచేలా చిన్న వయస్సులో పిల్లలు నేర్చుకోగలిగిన అన్ని మంచి విషయాలను నేర్పుతున్నారు.





డే కేర్ సెంటర్లలో ఆరు నెలల పిల్లల నుంచి నాలుగేళ్లలోపు పిల్లలను చేర్చుకుంటున్నారు. ఉదయం పూట 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇవి పనిచేస్తున్నాయి. డే కేర్ సెంటర్లు, అక్కడ అందిస్తున్న సదుపాయాలను బట్టి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయితే నెలకు రూ.1500 నుంచి రూ.3వేలు వరకు, ఉదయం నుంచి రాత్రి వరకు అయితే నెలకు రూ.3వేలు నుంచి రూ.6వేలు వరకు వసూలు చేస్తున్నారు. డే కేర్ సెంటర్‌లు పిల్లలకు రెండో ఇల్లులా మారాయి. పిల్లలకు సమయానికి భోజనం పెడుతూ, నిద్ర పుచ్చుతూ, బాగోగులు చూసుకుంటుండడంతో తల్లిదండ్రులు కూడా డే కేర్ సెంటర్స్ వైపు మొగ్గు చూపుతున్నారని అంటున్నారు విజయవాడలో ఓ సెంటర్ నిర్వాహకురాలు ఎస్.నాగమల్లిక. ఇంట్లో రెండు గదుల మధ్య ఉండడం కన్నా, పిల్లల మధ్య ఉండటం మంచిదని తల్లిదండ్రులు భావిస్తున్నారని ఆమె చెబుతున్నారు.

మేధో యశస్సు..!

బ్రిటన్‌లో అదరగొట్టిన కొలకలూరు బాలుడు

90 నిమిషాల్లో 360 ప్రశ్నలను ఛేదించిన యశ్వంత్



మేధో సంపత్తి పరీక్షలలో బ్రిటన్‌లో అగ్రగామిగా ఉన్న సంస్థ 'మెన్సా' నిర్వహించే ఐక్యూ పరీక్షల జోలికి ఎవ్వరూ వెళ్లరు... ఎందుకంటె పరువు పోతుందని. 162 పాయింట్లకు నిర్వహించే పరీక్షలో ఏ ఇరవై, పాతికో వచ్చే పరిస్థితి మరి. విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, నిపుణులు అప్పుడప్పుడు దీని ద్వారా తమ స్థాయి తెలుసుకుంటూ ఉంటారు. అటువంటి క్లిష్ట పరీక్షలో తెలుగు తేజం అందునా తెనాలి మండలం కొలకలూరుకు చెందిన 12 సంవత్సరాల బాలుడు బండి యశ్వంత్ నూటికి నూరు మార్కులు సాధించటమే కాకుండా, ఆ సంస్థ నిర్వహించే పరీక్షలలో అత్యధిక మార్కుల శ్రేణి తరగతిలో తొలి స్థానంలో నిలిచి సంచలనం సృష్టించాడు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన బండి కోటేశ్వరరావు, వెంకాయమ్మ దంపతుల కుమారుడు కృష్ణమోహన్. తెనాలి డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలలో పదో తరగతి వరకు చదివిన ఆయన తర్వాత వైజాగ్‌లో బిటెక్, చెన్నయ్ ఐఐటీలో ఎంటెక్ చేసి బ్రిటన్ చేరి సాఫ్ట్‌వేర్ నిపుణుడిగా స్థిరపడ్డారు. కృష్ణమోహన్ సతీమణి మాధవీలత గుంటూరుకు చెందిన వారు. ఈ దంపతుల కుమారుడే ఇప్పటి మన హీరో 'యశ్వంత్'. ప్రాథమిక దశ నుంచి బ్రిటన్‌లోనే చదువుకుంటున్న యశ్వంత్ తొలి నుంచి అన్నింటిలోనూ చురుకైన వాడు. కేవలం చదువు మాత్రమే కాకుండా సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనంలోనూ దిట్ట. కథలు రాస్తాడు, పాటలు పాడతాడు, పియానో, గిటార్, ఫ్లూట్ వాయిస్తాడు. ఏడాదికోమారు అక్కడ నిర్వహించే 'ఆర్ట్ క్యాంప్'లో చురుకుగా పాల్గొనడమే కాకుండా తన పాఠశాల బృందానికి నాయకత్వం వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ క్యాంపులో రచనలకు, డిబేట్ విభాగాలలో గత రెండు సంవత్సరాలుగా తొలి స్థానాలు కైవసం చేసుకున్నాడు. కరాటే కూడా సాధన చేస్తున్నాడు, బ్లాక్ బెల్ట్‌కు దగ్గరగా ఉన్నాడు. రూబిక్ క్యూబ్స్ పజిల్స్‌ను అత్యంత వేగంగా పరిష్కరిస్తాడు. అక్కడి భాష ఇంగ్లిషు, ఇంట్లో మాట్లాడుకునే తెలుగుతో పాటు ఫ్రెంచ్, స్పానిష్, జర్మన్ భాషలు చక్కగా మాట్లాడతాడు. లాటిన్, రష్యన్ భాషలు నేర్చుకుంటున్నాడు. ప్రస్తుతం 7వ తరగతి పూర్తి చేసుకుని 8వ తరగతికి వెళ్లబోతున్నాడు.

పరీక్షలో అబ్బురపరిచే ప్రతిభ: ఇటీవల బ్రిటన్‌లోని 'రెడింగ్'లో జరిగిన మెన్సా ఐక్యూ పరీక్షలో యశ్వంత్ పాల్గొన్నాడు. వివిధ శాస్త్ర, సాంకేతిక అంశాలతో పాటు వర్తమాన విషయాలపై సంధించిన, అత్యంత క్లిష్టమైన 360 ప్రశ్నలను 90 నిమిషాలలో సమాధానం రాయాల్సి ఉంటుంది. అంటే రమారమి ప్రతి 15 సెకన్లకు ఒక ప్రశ్నను అర్థం చేసుకుని సమాధానం రాయాలన్న మాట. సమాధానాలు పూర్తవటమే గగనమైతే, అందులో సరైన సమాధానాలు ఇచ్చే వారే అరుదు. అటువంటి పరీక్షలో యశ్వంత్, తనకు కేటాయించిన సమయంలో అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు రాసి, నూటికి నూరు శాతం ఫలితాన్ని సాధించి, సంస్థ నిర్వహించే పరీక్షలో అత్యధిక పాయింట్లు అయిన 162 చేజిక్కించుకున్నాడు. దీనితో సంస్థ యశ్వంత్‌కు ప్రతిష్టాత్మకరమైన తన సభ్యత్వాన్ని కూడా ఇచ్చింది.



తల్లిదండ్రులతో...

స్మార్ట్‌గా ఆలోచిస్తాడు

ఈ సందర్భంగా యశ్వంత్ తండ్రి బండి కృష్ణమోహన్ 'న్యూస్‌టుడే'తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఈ పరీక్ష రాయటానికి యశ్వంత్ అధికంగా కష్టపడిందేమీ లేదని, తొలి నుంచి ప్రతి విషయంలోనూ స్మార్ట్‌గా ఆలోచించటం అలవాటని, అదే రీతిలో దీనిలోనూ విజయం సాధించాడన్నారు. పాఠశాలలోనూ ఎప్పుడూ తొలి స్థానమేనని, ఆటలు, పాటలు వంటి అంశాలపైన కూడా మక్కువ చూపిస్తాడని, ప్రోత్సహించటం బాధ్యతగా భావిస్తామన్నారు. ఇక్కడి పాఠశాల విద్యావిధానం కూడా విభిన్నంగా, విద్యార్థులకు వినూత్నమైన ఆలోచనలు ఉద్భవించేలా సాగుతుందని, భయ పెట్టి చదువు చెప్పటం అనేది ఉండదని, సరదాగా సాగిపోయేలా ఉంటుందని, ఇదంతా కూడా యశ్వంత్ ఆలోచనల వేగానికి కారణాలని ఆయన విశ్లేషించారు.

అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి

సైన్స్, గణితం అంటే ఇష్టం. అంతరిక్ష పరిశోధనలు చేయటంపై ఆసక్తి. ఏదైనా వినూత్నంగా కనిపెట్టి దాని ద్వారా పారిశ్రామికంగా ఎదగటం నా లక్ష్యం. -యశ్వంత్

BUSINESS SERVICES

BUSINESS OFFER

Sri క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారుచేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73959 09546, 80561 01021.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97054 98444.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విఘ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distanceలో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-17. ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

MARRIAGE SERVICES

JEWELLERY



REAL ESTATE

FLAT FOR SALE

Penamaluru- CRDA Approved Ready to Occupy. 1266 S.Ft. E/F, 2 BHK Flat at Srihari Gardens @ 2700/- S.Ft. ✆ 70329 00579.

Luxury Flats Fully Finished 2, 3 B/R Flats for Sale in High Secured Luxury Gated Community @ Kanuru, Vijayawada. ✆ 98852 88853.

NTR హౌసింగ్ ప్రీమియం అపార్ట్‌మెంట్స్ విజయవాడ బందరు రోడ్డుకు అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సదుపాయాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ 92464 82022, 94401 20033, 73372 43565.

గుణదల to నున్న రోడ్డులో Power Grid దగ్గర, Main Roadకు ఆనుకొని, Gated కమ్యూనిటీలో 2&3 BHK ఫ్లాట్లు అమ్మకం. pmay స్కీము వర్తిస్తుంది. EMI సౌ॥. 90% Loan ✆ 95053 31020.

VJA లక్ష్మీపతినగర్, ఆటోనగర్ గేటు వద్ద 3 BHK ఇండివిడ్యువల్ ఫ్లోరు అమ్మకం. తూర్పు ఫేస్ 2200 S.Ft బ్రాండెడ్ ఫిటింగ్స్‌తో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 90144 47273, 98499 95877.

3BHK Luxury Flat 1st Floor Ready to Occupy at Gollapudi one Centre, Krishna Dist. Contact: 9246542952/ 9546579542

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 ల॥ నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

ప్రకాశం బ్యారేజి సమీపంలో ఉండవల్లి సెంటర్ దగ్గర 2,3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో 100% వాస్తుతో అమ్మకానికి కలవు. 92468 84929

అజిత్‌సింగ్‌నగర్ (VJA) నందమూరినగర్‌లో అతిసువిశాలమైన 3 & 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98485 57673, 96668 14977.

గన్నవరం రాయ్‌నగర్ చర్చి రోడ్‌లో రవీంద్ర భారతీ స్కూల్ దగ్గర NTR ఎన్‌క్లేవ్ నందు 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91000 55292.

గన్నవరం శ్రీనగర్ కాలనీలో సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర NTR ఎలైట్ నందు 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91000 55292.

భారతీనగర్, వినాయక థియేటర్ ఎదురు, రింగ్‌రోడ్డు, E/F, ఫర్నిష్డ్ 2 BHK (1010 S.Ft) ఫ్లాట్ అన్ని సౌ॥తో అమ్మకం. ✆ 91773 67799.

FLAT FOR SALE
FOR COST TO COST RATE
Fully Furnished
Ready to Occupy 3BHK
Flat No. 202, 2nd Floor,
Nagapurna Towers,Bellam Vari Street, Prasadam Padu, VIJAYAWADA
Cont: 9848280088

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

VJA పటమట మరీదు పుల్లారావు వీధిలో 93 గ॥ W/F గల G + 2 హౌస్ అమ్మకమునకు కలదు. D.No.58-5-24. ✆ 99893 15271.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.

LAND FOR SALE

చల్లపల్లి మండలం వక్కలగడ్డలో మెయిన్ రోడ్డు ప్రక్కన కృష్ణా గారి మెస్ ఇండస్ట్రీ ఎదురుగా ఉన్న 70 సెంట్ల స్థలం అమ్మబడును. Cont: 94938 52348.

ప్రకాశం జిల్లా ఉలవపాడు దగ్గర 5 1/2 య మామిడి తోట మరియు కనిగిరి దగ్గర 40 య 'Z' బ్లాక్ గ్రానైట్ పొలం కలదు. సంప్ర: 9490226884, 9063940577.

PLOT FOR SALE

ఉయ్యూరు దగ్గర CRDA ప్లాట్స్, చ॥గ॥ 5,900/-, 80% బ్యాంక్‌లోన్ బందర్‌రోడ్డుకి అతి చేరువలో, సిటీబస్‌రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్. 9 గ్రా॥ గోల్డ్. రి॥జి ఫ్రీ ✆ 92907 29258.

ఫ్రీ రిజిస్ట్రేషన్ గణపవరం దగ్గర విస్సన్నపేట వెళ్ళే హైవే ఫేసింగ్‌తో ప్లాట్స్ ప్రతి ప్లాట్‌కి పది సం॥ వయస్సు గల రెండు మామిడి చెట్లు కలవు. ✆ 99669 66796.

గుంటూరు జిల్లా కాజ నేషనల్ హైవే టోల్‌గేట్ దగ్గర సాయిబాబా గుడి ప్రక్కన 30 అ॥ రోడ్డుతో ఉత్తరం ఫేస్ ప్లాటు నెం: 12, 291 చ॥గ॥ అమ్మకం. ✆ 90102 13888, 97048 37308.

మంగళగిరి నేషనల్‌హైవే హ్యాపీక్లబ్ వెంచర్‌లో ప్లాటు నెం: 878, 883 తూర్పు, దక్షిణం 20 అ॥రోడ్డుతో, 510 గ॥ అమ్మకం. ✆ 97048 37308, 92464 12213.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 93906 65999.

ఫ్లాష్... ఫ్లాష్.. అమరావతి & ORR కు దగ్గర 100 చ॥గ॥ 3.50 లక్షలు & గన్నవరం, నూజివీడులలో GPA - CRDA ప్లాట్లు కలవు. ఓపెనింగ్ ఆఫర్ 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ✆ 89858 22844.

విజయవాడ గుంటూరు NH-5లో పెదకాకాని MRO ఆఫీసు దగ్గర హిందూఫార్మశీ కాలేజిని ఆనుకొని 497 చ॥గ॥ ప్లాటు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 93925 11116.

బందరురోడ్డు కంకిపాడు బైపాస్‌కి దగ్గరగా 250 గ॥ ఉడా లేఅవుట్ ప్లాటు & నెప్పల్లిలో N/E 295 గ॥ కేసరపల్లి హైవేకి దగ్గరగా 211 గ॥ అమ్మకం. ✆ 98663 53335.

గజం 4200/- అన్ని అనుమతులు, తక్షణ రిజిస్ట్రేషన్, జాతీయ రహదారిపై, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాట్స్ కలవు. ✆ 94411 74199.

AP రాజధానిలో SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

ఆంధ్రారాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143

4 **లక్షలతో** ప్లాటు కొనండి. నెలకి రూ. 1000/- అద్దె పొందండి. రాజధానికి, హైవేకి, రింగ్‌రోడ్డుకి దగ్గర్లో. (నో బ్రోకర్స్) ✆ 99666 41969.

కొలనుకొండ మెయిన్‌రోడ్డు E/F 150 చ.గ. రెండు స్థలాలు ఇళ్ళమధ్య ప్రక్కప్రక్కన కలవు. విడిగా/మొత్తంగా అమ్మకం కలవు. చ॥గ॥ రూ.6,500 ✆ 80087 83669.

FOR ADVERTISEMENT ENQUIRY
Cell : 80087 09525
80080 12644
80087 09526
Ph : 2494900
(10 AM to 6PM)

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIE

CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

LEASE

LEASE
Need one open yard with office approx 2000 sqft in iron market for lease for reputed firm (Mangal commercial Pvt. Ltd. of Raipur) in Vijayawada.
PLEASE CONTACT
9425285123

REPAIRS

A.Cలు, వాషింగ్‌మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, T.Vలు గ్యారంటీగా రిపేరు చేయబడును. & ప్లంబింగ్ వర్క్స్ కొరకు సంప్ర: M.R ఎలక్ట్రానిక్స్, పటమట, విజయవాడ. ✆ 83414 00281, 84999 50163.

TO-LET

Eluru Road: విజేత హాస్పిటల్ దగ్గర 3 BHK పుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ A.Cలు etc. అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 95053 31020.

COMMERCIAL

7500SFT (2500 X 3 Floors) Under Construction (Customisable) Commercial Space For Lease @ Donbosco School Road, Gurunanak Colony. Ph: 8639181609.

COMMERCIAL BUILDING FOR RENT
8000 Sft G+3 is available for Rent Suitable for Banks/ Offices/ShowRooms at Gollapudi. Opp: Kirana wholesale MarketYard VIJAYAWADA
Cont: 9848280088

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

భవిష్య డెవలపర్స్ Ltd కంపెనీకి GMలు, AGMలు, SMMలు కావలెను. Salary: 15 to 25,000/- + ఇన్సెంటివ్స్ ✆ 81210 18020.

B.Tech Civil/ Mech/ EEE/ EC (Freshers) Accountants. Exp, Hardware & Net Working/ ITI/ Diploma/ Admin Comp - Operators. ✆ 76590 33855.

Wanted Stewards & Captains For 3 Star Hotel in Vijayawada, Phone: 88855 12494.

The Houzz, Governorpet- Requires Accountant (F), Showroom Executive (F), Mktg. Executive (M). ✆ 88856 51412, 96520 14455.

Wanted Marketing Executives and Technicians to Work in Sunshine Solar System Pvt. Ltd, Vijayawada. ✆ 88866 38899, 98850 45455.

English, Social, Science, Hindi are Required. Part Time n Full Time ★ CBR School, Ketanakonda, ✆ 90320 65279.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

Wanted Senior Audit Assistant. B.Com/ M.Com, 2-5 Years Experience. Computer Knowledge for a Reputed C.A Firm in VJA-2. Mail: rao_maddula@yahoo.com ✆ 98481 47063.

A Leading Abroad Educational Company Requires 1. Marketing Executives-3, Telecallers-5. Eligibility Any Degree. Attractive Salary & Incentives. Cont: 94941 11144, 88856 41144.

Work from Home. Qul: 10వ తరగతి / ఆపైన, వీక్లీ... వీక్లీ... పేమెంట్స్, విజయవాడ. ✆ 79938 21967, 88977 64285.

అర్జెంట్‌గా కావలెను. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572916.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

హోటల్ నందు టిఫిన్‌మాస్టర్, సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 91778 22472, 88866 88442, 45.

Airtel సంస్థ నందు పని చేయుటకు లేడీ టెలీకాలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Opp: SBI, గాంధీనగర్. ✆ 99084 42541, 96765 40172.

విజయవాడ మొబైల్ షోరూమ్‌లో పనిచేయుటకు బ్రాంచి మేనేజర్స్, క్యాషియర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. జీతం: 10K to 20K. కాల్/ వాట్సప్. ✆ 95059 49433.

ట్విల్స్ క్లాతింగ్ లిమిటెడ్ వారి గోడౌన్ నందు పనిచేయుటకు హెల్పర్లు (M/F) కావలెను. ఎనికేపాడు, విజయవాడ. ✆ 94407 15489, 93945 07828.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. మైలవరం బ్రాంచినందు పనిచేయుటకు బ్రాంచి మేనేజరు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ, వయస్సు: 35 సం॥ల లోపు, ఏదైనా ఇన్సూరెన్స్ రంగం, ఇతర ఫైనాన్స్ సంస్థలలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 98498 24080, 90100 71818.

Wanted Accountants: రియల్ ఎస్టేట్ రంగంలోనే సంచలనం సృష్టిస్తూ రాజమండ్రి - విజయవాడలలో అనేక వెంచర్లు, అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న రాకీ అవెన్యూస్‌లో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం మరియు అర్హత గల 1) సీనియర్ అకౌంట్స్ మేనేజర్-1, 2) మేనేజర్ అకౌంట్స్-1, 3) అకౌంటెంట్స్-2, 4) అసిస్టెంట్ అకౌంటెంట్స్-2 కావలెను. మంచి జీతం. సెల్: 77025 95588, 77029 15577.

విశాఖపట్నంలో స్వీట్‌షాపులో పనిచేయుటకు (Male) హోమ్‌ఫుడ్ మాస్టర్, హెల్పర్స్ సేల్స్‌మెన్స్ కావలెను. Contact: 9491862379.

ప్రముఖ ISO సర్టిఫైడ్ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల బ్రాంచ్ మేనేజర్స్ ఏరియా మేనేజర్స్ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సం॥ 70328 08121.

ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు GNM, ANM మహిళా అభ్యర్థులు మరియు ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

ప్రముఖ Ad ఏజెన్సీలో పనిచేయుటకు ఫొటోషాప్ డిజైనర్, Tata Ace డ్రైవర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, వెల్డర్ కావలెను. సంప్ర: 98665 01439.

Foton Decors సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూవీలర్ తప్పనిసరి. ✆ 93464 19999.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567

FOR ADVERTISEMENT ENQUIRY
Cell : 80087 09525
80080 12644
80087 09526
Ph : 2494900
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

16 దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అర్చకుడికి మనగుడి సామగ్రి అందజేస్తున్న శోభారాణి. శివాజీ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే మనగుడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 16 దేవాలయాలను ఎంపిక చేసి శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు తితిదే విజయవాడ డిప్యూటీ ఈవో శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయా దేవాలయాల్లో గోపూజ, ఉట్టికొట్టే కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ మేరకు ఆదివారం స్థానిక తితిదే కల్యాణమండపంలో మేనేజర్ శోభారాణి అర్చకులకు కిట్లను పంపిణీ చేశారు. యువజన సమన్వయకర్త నాగలింగం శివాజీ, సీవీఆర్‌కె ప్రసాద్ పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు సందర్శన గొప్ప అనుభూతి



ప్రాజెక్టును పరిశీలిస్తున్న అమరావతి బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇలాంటి ప్రాజెక్టును సందర్శించడం గొప్ప అనుభూతితో పాటు మంచి అనుభవం వస్తుందని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ ఛైర్మన్ ఎ.నాగమల్లేశ్వరావు అన్నారు. ఆదివారం అమరావతి ప్రాంతంలోని కాంట్రాక్టర్లు, బిల్డర్లు, అసోసియేషన్ సభ్యులు విజయవాడ నుంచి పోలవరం చేరుకుని గోదావరి మీద నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విజయవాడలో నాగమల్లేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ పోలవరం దేశంలోనే ఒక అద్భుత ప్రాజెక్టు అని, ఇంజినీరింగ్ విభాగానికే పెద్ద సవాల్ వంటిదన్నారు. అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. అసోసియేషన్ కార్యదర్శి టి.వంశీకృష్ణ, కోశాధికారి ఎస్.కె.రజా, సంయుక్త కార్యదర్శులు పి.నాగేశ్వరావు, జి.శివప్రసాద్, మేనేజింగ్ కమిటీ సభ్యులు జి.హరిబాబు, ఎ.రవికుమార్, ఎస్.సత్యనారాయణ, ఎస్.కె.కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

అవధానం.. తెలుగు వారి సొత్తు



కార్యక్రమంలో పాల్గొన్న రామాచార్యులు తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : అవధాన ప్రక్రియ తెలుగు వారి సొత్తు అని రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ విజయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం విజయవాడలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ అమరావతి, విజయవాడలో ఆంధ్రా ఆర్ట్సు అకాడమీ, కల్చరల్ సెంటర్, పోలవరపు కోటేశ్వరరావు కళా సమతి, శారదా స్రవంతి ఆధ్వర్యంలో 'అష్టావధానం' సదస్సు నిర్వహించారు. అవధాని దూపాటి రామాచార్యులు పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అలవోకగా, చమత్కారంగా సమాధానాలిచ్చి సభికులను రంజింపచేశారు. కోనేరు కల్పన అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా కేంద్ర పీఎఫ్ కమిషనర్ డాక్టర్ జాయ్‌వళయిన్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల హోదాకు కృషి

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాల హోదా తీసుకురావడానికి కృషి చేయాలని కమ్యూనిస్టు నాయకులు సీహెచ్ బాబూరావు అన్నారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల 4వ ఆత్మీయ సమావేశం ఆదివారం కళాశాల కౌన్సెలింగ్ హాలులో జరిగింది. 1962 నుంచి కళాశాలలో వివిధ బ్యాచ్‌ల్లో పలు ట్రేడుల్లో విద్యనభ్యసించిన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పూర్వ విద్యార్థులు కార్యక్రమానికి హాజరైన తమ అనుభవాలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పడి 16 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి గోపీచంద్ వివరించారు. కళాశాల ప్రగతి, అవసరాలు, సమస్యలను ప్రిన్సిపల్ వి.ఎస్.చలపతిరావు వివరించారు. సమావేశంలో సంఘం అధ్యక్షు ఎం.సాంబశివరావు, సభ్యులు ఎస్.ఆర్.కోటేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు, ఎన్.రంగారావు, కె.అజయ్‌కుమార్, ఎన్.వెంకటరత్నం, ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు సీహెచ్ మధుసూదనరావు, ఎం.ప్రేమ్‌చంద్, వేణు, బాబూరావు, భానుమూర్తి పర్యవేక్షించారు. సంఘం భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు.



మాట్లాడుతున్న సంఘం ప్రధాన కార్యదర్శి గోపీచంద్

భార్గవ సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న సత్యప్రసాద్ తదితరులు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే : బయోటెక్నాలజీ, సెల్యూలర్ బయాలజీలో దేశంలోనే కొత్త ఒరవడిని సృష్టించిన పి.ఎం.భార్గవ శాస్త్రీయ దృక్పథం ఉన్న సామాజిక శాస్త్రవేత్త అని జన విజ్ఞాన వేదిక ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజయవాడ గవర్నర్‌పేట ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ప్రజాసైన్స్, ఉద్యమనేత, సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్, అంతర్జాతీయ జీవకణ శాస్త్రవేత్త పి.ఎం.భార్గవ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలను విస్తృతపరచడంలో ప్రభుత్వానికి ఆయన సలహాదారుడిగా పని చేశారని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా డీఎన్ఏ, ఫింగర్‌ప్రింట్స్‌ను ఆవిష్కరించి, ఆ టెక్నాలజీ అభివృద్ధి చెందేందుకు సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్(సీడీఎఫ్‌డీ) విభాగాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పుడు అదే నేర పరిశోధనకు ఎంతగానో ఉపయోగపడుతోందని చెప్పారు. అనంతరం విశాలాంధ్ర మాజీ సంపాదకులు రాఘవాచారీ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా శాస్త్రవేత్తలకు సైంటిఫిక్ వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసిన ఘనత భార్గవకే దక్కుతుందన్నారు. నాస్తిక కేంద్రం నిర్వాహకులు విజయం మాట్లాడుతూ పీఎం భార్గవ అతిసామాన్య ప్రజల వద్దకు సైన్సును తీసుకెళ్లారని కొనియాడారు. కార్యక్రమంలో ఆలిండియా పీపుల్ సైన్స్ నెట్‌వర్క్(ఏఐపీఎస్ఎన్) జాతీయ కార్యదర్శి టి.రమేష్, ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబు, ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఉషారాణి, ప్రజాశక్తి ఎడిటోయల్ బోర్డు సభ్యురాలు శాంతిశ్రీ, ఎం.బి.వి.కె కన్వీనర్ మురళీకృష్ణ, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, అరసం నాయకులు కొండపల్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఈనాడు

- ఉదయం 10 గంటలకు గవర్నర్‌పేటలోని ఐ.ఎం.ఎ. హాలులో 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' రెండో రోజు కార్యక్రమాలు ప్రారంభం.
- ఉదయం 10.30 గంటలకు గాంధీనగర్‌లోని అలంకార్ సెంటరు ధర్నా చౌక్‌లో ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా.
- ఉదయం 11 గంటలకు కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటరు నుంచి జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో 400 అడుగుల త్రివర్ణపతాకం ఊరేగింపు.
- ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లోని అలంకార్ సెంటరు ధర్నాచౌక్‌లో ఆంధ్రప్రదేశ్ 104 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చంద్రన్న సంచార చికిత్స ఒప్పంద ఉద్యోగుల ధర్నా.
- సాయంత్రం 5.30 గంటలకు గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో తేజ ఆర్ట్స్, అమరావతి కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తేజ ఆర్ట్స్ 17వ వార్షికోత్సవం; 6.00 గంటలకు ఆపాత మధురగీతాల సినీ సంగీతవిభావరి.
- రాత్రి 9.30 గంటలకు బి.ఆర్.టి.ఎస్. రోడ్డు శారదా కళాశాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతమాత పూజ, కాగడ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో పృథ్వీరాజ్ చౌహాన్ నాటక ప్రదర్శన, బహుమతి ప్రదానోత్సవం.

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

జీఎస్టీ సువిధ కేంద్రం ప్రారంభం

గవర్నర్‌పేట(విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్టీ సేవలు ప్రారంభించినట్లు బోధ్ ట్రీ సంస్థ ప్రధానాధికారి సత్యనారాయణ తెలిపారు. జీఎస్టీ అమలులో వ్యాపారులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తినా తగిన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సువిధ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆదివారం ఉదయం గవర్నర్‌పేట లెనిన్ సెంటరులోని ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నగరంలో వ్యాపారులకు అందిస్తున్న జీఎస్టీ సేవల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ది మాండమస్ సంస్థ ద్వారా వ్యాపారులకు జీఎస్టీలో వచ్చే ఇబ్బందులను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా 34 సంస్థలకు అనుమతి ఇవ్వగా తమ సంస్థ దానిలో ఒకటని తెలిపారు. మాండమస్ సంస్థ సీఈఓ కె.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాకు 20 సువిధ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా జీఎస్టీ జీఎస్టీ రిజస్ట్రేషన్, క్రియేషన్, ఎకౌంటింగ్, ఇన్వాయిస్, డేటా ఎంట్రీ తదితర సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీలో ఎవరికైనా సందేహాలు వస్తే మాంటిస్సోరి కళాశాల రోడ్డులోని పార్థవి టెక్నాలజీస్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సువిధ కేంద్రం ప్రతినిధులు రమేష్, సత్య కరుణ్, నరేష్‌బాబు, భవానీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన విరాళాల పరంపర

మల్లేశ్వరాలయ అభివృద్ధికి రూ. 2,60,700 విరాళం..

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల నిత్యాన్నదాన పథకానికి నలుగురు దాతలు వేర్వేరుగా విరాళాలను ఆదివారం అందజేశారు. విజయవాడకు చెందిన లంక శ్రీనివాస్ రూ.1,01,116, హైదరాబాద్ నివాసి రూ.1,00,116, గుంటూరు జిల్లా మున్నంగి వారిపాలెంకు చెందిన ఈమని కనకరెడ్డి రూ.1,00,116, విజయవాడ కానూరు ప్రాంతానికి చెందిన అట్లూరి విశ్వేశ్వరరావు రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. దాతలు విరాళాలను దేవస్థానం ఛైర్మన్ యలమంచలి గౌరంగబాబు, దేవస్థానం సూపరింటెండెంట్లు ఆనంద్‌కుమార్, శ్రీనివాసరావుకు చెక్కుల రూపంలో అందించారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేసిన తరువాత ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు.



విరాళాన్ని అందజేస్తున్న జమ్ము సూర్య వెంకట గణేష్, కుటుంబ సభ్యులు

మల్లేశ్వరాలయ అభివృద్ధికి రూ. 2,60,700 విరాళం.. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ అభివృద్ధికి హైదరాబాద్ నివాసి జమ్ము సూర్య వెంకటగణేష్ కుటుంబం రూ.2,60,700 విరాళాన్ని ఆదివారం అందజేశారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో దాత కుటుంబానికి వేదపండితులు ఆశీర్వచనంచేయగా సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జి.పద్మశేఖర్, ఏఈవో అచ్యుతరామయ్య పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

రజకుల సమస్యలు తీర్చండి

సూర్యారావుపేట(విజయవాడ): రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చెంనాయుడికి ఆంధ్రప్రదేశ్ రజక సమాఖ్య డైరెక్టర్ భవిరి సింహాచలం కోరారు. ఆదివారం ఉదయం మంత్రి అచ్చెంనాయుడిని ఆయన ఛాంబర్‌లో కలుసుకుని వినతిపత్రం సమర్పించారు. రజకులకు దోబీఘాట్లు కట్టాలని వారికి అవసరమైన రుణాలను తక్కువ వడ్డీకి అందించాలని కోరారు. పొదిరింటి గంగయ్య, దకమరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3గంటలకు సుప్రభాత సేవ అనంతరం అమ్మవారికి వస్త్రాలంకృత సేవను రుత్వికులు నిర్వహిస్తారు. టిక్కెట్టు రుసుము రూ.25 వేలు చెల్లించిన ఆరుగురు భక్తులను మాత్రమే ఈపూజకు అనుమతిస్తారు. వీరికి అమ్మవారి తొలి దర్శనం, ఆశీర్వచనం ఉంటుంది.

★ దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు చేస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : ఆగస్టు 22 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజిలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

అర్జిత సేవలు : అక్టోబరు 13వ తేదీకి సోమవారం జారీచేయనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

✪ రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

✪ సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు కచ్చితంగా కేంద్రానికి రావాలి.

✪ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు అంగీకరించరు.

✪ కేంద్రం తెరిచి ఉండే వేళలు :

సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు. **- న్యూస్‌టుడే, లబ్బీపేట(విజయవాడ సిటీ)**

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.20/25, టమాటా రూ.36, బెండ రూ.17, పచ్చిమిర్చి రూ.29, కాకర రూ.15, బీర రూ.14, క్యాబేజి రూ.18, క్యారెట్ రూ.56, దొండ రూ.14, బంగాళదుంప రూ.12, ఉల్లిపాయలు రూ.30, గోరుచిక్కుళ్లు రూ.22, దోస రూ.14, సొర రూ.6/7, పొట్ల రూ.10/8, అరటికాయ రూ.8/7, చామదుంప రూ.26, ములక్కాయ రూ.5/6, ఆకు కూరలు 1 కట్ట రూ.2, కంద రూ.24, బీట్‌రూట్ రూ.28, కీరదోస రూ.18, బీన్స్ రూ.60, క్యాప్సికమ్ రూ.47, నిమ్మ (డజను) రూ.10/12, కొత్తిమీర కట్ట రూ.5/10, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.10/12, అల్లం రూ.66. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.



నేనే రాజు నేనే మంత్రి.. అన్నపూర్ణ, అలంకార్, వెంకటస్వర్ణ ప్యాలెస్, శ్రీనివాసమహల్, నీలిమ, రాంగోపాల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), శ్రీరామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం), **జయ జానకి నాయక..** అప్సర, స్వర్ణప్యాలెస్, సౌమ్య, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి) **లై...** శైలజ, శకుంతల, నవరంగ్, రాజకుమారి, స్వాతి, రాఘవేంద్ర, వినాయక్, విజయలక్ష్మి (కానూరు), బాలాజీ సినీవిల్లా (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **నక్షత్రం..** జయరాం, **గౌతమ్‌నంద..** వెంకటేశ్వర ప్యాలస్, **లై.., నేనేరాజు నేనే మంత్రి, జయ జానకి నాయక..** రవీంద్రసినిమాస్ (పాయకాపురం), **ఫిదా..** కపర్థి, రామకృష్ణ, **లంక..** కళ్యాణచక్రవర్తి,

ఐ3 - రాజ్, యువరాజ్: ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై.

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, లై

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా,

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా, The Emoji Movie

Y. Screens: (బస్టాండ్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి

కొనసాగుతున్న కూల్చివేతలు

పెనమలూరు, న్యూస్‌టుడే: బందరు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన భవనాల కూల్చివేత పనులు ఆదివారం కూడా కొనసాగాయి. భారీ భవంతులను నేల మట్టం చేశారు. కొన్నిచోట్ల ఎడాపెడా భవనాలను కూల్చివేస్తుండడాన్ని పలువురు అడ్డగించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. తాత్కాలికంగా మొత్తం 83 భవనాలను తొలగించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేసుకొన్న అధికారులు ఆదివారం సాయంత్రానికి 73 భవనాలను నేలమట్టం చేశారు. సోమవారం ఉదయానికి మిగిలిన పది భవనాలను తొలగించడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. పెనమలూరు సెంటర్ నుంచి తాడిగడప సెంటర్ వరకు బందరు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడికక్కడ రాళ్ల గుట్టలు పేరుకుపోగా వీటిని తొలగించడానికి సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. వీటిని తొలగించడానికి వస్తున్న టిప్పర్‌లు, లారీలతో బందరు రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. పెనమలూరు తహసీల్దారుతో పాటు మరో నలుగురు తహసీల్దారు కూల్చివేతల పనులను పర్యవేక్షించారు. ఈ ప్రాంతంలోని కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులు, ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వాహనదారులు ఈ ప్రాంత స్వరూపం మారిపోవడంతో కొంత గందరగోళానికి గురయ్యారు. సోమవారం ఉదయానికి కూల్చివేత ప్రక్రియను పూర్తిచేసి శిథిలాలను తరలించే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉన్నతాధికారులు తమకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను, యంత్రాలను సమకూర్చకపోవడంపై దిగువస్థాయి అధికారులు, సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఐదంతస్తులు, ఇతర భారీ భవంతులను కూల్చివేయడానికి అందుబాటులో ఉన్న పొక్లెయినర్‌ల ఎత్తు చాలకపోవడంతో ఆదరాబాదరా రబ్బీసును రప్పించి వాటిపైకి యంత్రాలను ఎక్కించి పడగొట్టాల్సి వస్తోందంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.



ఐదంతస్తుల భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం



భవన శిథిలాలను బయటకు తరలించడానికి టిప్పర్లలో నింపుతున్న దృశ్యం



పోరంకి సెంటర్‌లో రాళ్ల కుప్పలుగా మారిన భవనాలు

చిట్కాలతో లెక్కలు సులువు

ముగిసిన 'ఈనాడు హాయ్‌బుజ్జీ' శిక్షణ కార్యక్రమం

పటమట,. న్యూస్‌టుడే: లెక్కలంటే చాలా మంది విద్యార్థులు భయపడుతుంటారు. కానీ అందులోని కిటుకులు, చిట్కాలు నేర్చుకుంటే లెక్కలు ఎంతో సులువో. ఆ కిటుకులను విద్యార్థులకు నేర్పించేందుకు 'ఈనాడు హాయ్‌బుజ్జీ' ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఐదో తరగతి నుంచి పదో తరగతి లోపు విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. పెన్ను, పేపరు అవసరం లేకుండా, లెక్కలను అతి సునాయాసంగా, తక్కువ సమయంలో ఎలా చేయవచ్చో శిక్షకురాలు ఎం.వెంకటేశ్వరమ్మ విద్యార్థులకు వివరించారు. రెండు ఆదివారాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణితం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడంతో పాటు అందులోని మెలకువలను కూడా అర్థమయ్యేలా వివరించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు.

గమనిక: లెవల్-2 శిక్షణ కార్యక్రమం ఆగస్టు 20, 27 తేదీలు (ఆదివారాలు) జరుగుతుంది. మరిన్ని వివరాలకు 8008551055 నెంబరులో సంప్రదించగలరు.



ధ్రువ పత్రాలతో శిక్షణ పొందిన విద్యార్థులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
★ ఆయుష్ (ఉ.9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO: ఉదయం: 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

విద్యార్థులకు పోటీలు



చిన్నారి విజేతకు బహుమతి అందజేస్తున్న కె.వి.కృష్ణాజీ, భాస్కరమూర్తి తదితరులు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం, ఎల్‌జీ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్‌జీ, సోనోవిజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్యం, పాటలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. అరండల్‌పేట సోనోవిజన్ షోరూంలో జరిగిన కార్యక్రమంలో ఎల్‌జీ బ్రాంచి మేనేజర్ కె.వి.కృష్ణాజీ, సోనోవిజన్ అధినేత భాస్కరమూర్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ఎల్‌జీ షోరూంల్లో ఎల్‌జీ ఫ్రీడం ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎల్‌జీ ఏరియా మేనేజర్ పి.కిషోర్‌బాబు, మార్కెటింగ్ మేనేజర్ మెహర్‌జి తదితరులు పాల్గొన్నారు.

కాపు రిజర్వేషన్‌పై చర్చలు సఫలం కావాలి

చుట్టుగుంట(సీతారాంపురం, న్యూస్‌టుడే): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు పిలుపు మేరకు కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలను బీసీ జాబితాలో చేర్చడానికి సమయం ఆసన్నమయ్యిందని జిల్లా కాపునాడు అధ్యక్షుడు బేతు రామమోహనరావు తెలిపారు. అయిదో డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాపులకు రిజర్వేషన్ పునరుద్ధరించి, నేటికీ ఆయన పేరు కాపుజాతి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కాపులకు న్యాయం చేసి వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించాలన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల కాపు నాయకులు ఈనెల 14న ఉదయం 9 గంటలకు గాంధీనగర్‌లోని రాష్ట్ర కాపునాడు కార్యాలయానికి, అక్కడి నుంచి అందరూ కలిసి ది వెన్యూ ఫంక్షన్ హాలుకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాపు నాయకులు తోట పాండు, ఆళ్లమళ్ల సుబ్రహ్మణ్యం, బశెట్టి ప్రసాద్, ముత్యాల రమేష్, కొల్లా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణం ఇప్పిస్తానని మోసం.. ఇద్దరి అరెస్టు

చిట్టినగర్, న్యూస్‌టుడే: బ్యాంకు రుణం ఇప్పిస్తామని వెటర్నరీ వైద్యురాలిని మోసం చేసిన ఘటనలో ఇద్దరు వ్యక్తులను టూటౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పశు వైద్యాధికారి ఆనంద్ ధనలక్ష్మి (52) మహంతిపురం జడా పాపయ్యవీధిలో నివాసం ఉంటున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రుణం ఇప్పిస్తామని అదే వీధికి చెందిన చిత్తు కాగితాల వ్యాపారం చేసే కోళ్ల రాజేష్(26), శ్రీనివాసరావు అనే ఇద్దరు వ్యక్తులు మూడేళ్ల క్రితం నమ్మబలికి దానికి సంబంధిన పత్రాలపై సంతకాలు చేయించారు. కొంతకాలం వేచి చూసి రుణం రాకపోవడంతో ఆ విషయం వారిద్దరిని అడగకుండా వదిలేసింది. కాగా శ్రీరామ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో కృష్ణలంకకు చెందిన ఫర్నీచర్ వ్యాపారం చేసే శ్రీదేవి, గురవయ్య అనే వారికి ధనలక్ష్మి సంతకాలు పెట్టిన పత్రాలను ష్యూరిటీగా పెట్టారు. ఆ కంపెనీ నుంచి రూ.5లక్షలు రుణం వారికి ఇప్పించారు. రాజేష్, శ్రీనివాసరావు ఈ మేరకు కమీషన్ తీసుకున్నారు. ఈ తంతు అంతా కూడా ధనలక్ష్మికి తెలియకుండా జరిగిపోయింది. రుణం తీసుకున్న శ్రీదేవి వాయిదాలు చెల్లించడం లేదు. అయితే ఇటీవల రుణం ఇచ్చిన ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో వచ్చిన మేనేజర్ బకాయి గురించి ఆరా తీసి, ధనలక్ష్మికి విషయం చెప్పకుండానే కోర్టు ద్వారా ఆమె జీతానికి రూ.7.5లక్షలకు ఎటాచ్‌మెంట్ చేయించాడు. .జీతంలో డబ్బులు కట్ కావడంతో అవాక్కైన ఆమె జరిగిన మోసాన్ని తెలుసుకొని టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మహంతిపురానికి చెందిన కోళ్ల రాజేష్, కృష్ణలంకకు చెందిన శ్రీదేవిలను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

'గ్రేటర్'లో మరో రెండు పంచాయతీలు

- మంత్రి ప్రతిపాదనకు కౌన్సిల్ ఆమోదం
- గ్రేటర్ విజయవాడలో ఇక 47 గ్రామాలు
- ప్రభుత్వ నిర్ణయమే తరువాయి

విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

విజయవాడ నగరాన్ని గ్రేటర్‌గా చేయాలన్న ప్రతిపాదనలు నత్తనడకన సాగుతున్నా, గ్రేటర్ కింద మరో రెండు గ్రామ పంచాయతీలు విలీనానికి తాజాగా బీజం పడింది. ఈమేరకు మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తాజాగా కౌన్సిల్ ముందుకు తెచ్చిన ప్రతిపాదనకు సభ్యుల నుంచి ఆమోదం దక్కింది. ఫలితంగా గ్రేటర్ కింద ఇప్పటి వరకు ఉన్న 45 గ్రామాల సంఖ్య ఇకపై 47 చేరుకోనున్నాయి.

విజయవాడను గ్రేటర్ సిటీగా మార్చాలన్న ఏళ్ల నాటి ప్రతిపాదనలు కొలిక్కివచ్చినట్టే వస్తూ వెనక్కుపోతున్నాయి. ఆపై మరలా నగరవాసుల్లో ఆశలు రేపుతున్నాయి. తాగా నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నగర శివారు పంచాయితీ గ్రామాలైన కొత్తూరు తాడేపల్లి, పైడూరుపాడు పంచాయతీలను గ్రేటర్ ప్రతిపాదన కిందకు తెచ్చేలా తాజాగా కౌన్సిల్ ముందుకు ప్రతిపాదన తేగా దానిని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సభ్యుల్లోనూ, నగరవాసుల్లోనూ గ్రేటర్‌సిటీపై మళ్లీ ఆశలు చిగురించాయి.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 45 గ్రామాలను విలీనం చేయడం ద్వారా గ్రేటర్ సిటీగా నగరాన్ని తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలకు ప్రభుత్వం నుంచి సానుకూలత రావాల్సి ఉంది. దీనిపై ఇప్పటికే పలుమార్లు తీర్మానాలు ఆమోదించి ప్రభుత్వానికి పంపగా, ఇటీవల గ్రేటర్‌పై అధ్యాయనానికి రాష్ట్ర కంట్రీప్లానింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ నగరానికి వచ్చింది. భౌగోళిక, మౌలిక అంశాలపై అధ్యయనం చేయడం ద్వారా గ్రేటర్‌పై ఆశలను పెంచింది. తదుపరి కొద్ది రోజులకు విజయవాడ ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతి పరిధిలోనే ప్రధాన నగరంగా ఉన్నందున ఇక గ్రేటర్‌గా చేయాల్సిన అవశ్యకత ఏముందంటూ పురపాలకశాఖ శాఖమంత్రి నారాయణ వ్యాఖ్యానించడంతో గ్రేటర్ ఆశలు సన్నగిల్లాయి. అయితే తిరిగి కొద్దిరోజుల కిందట విజయవాడ గ్రేటర్ అంశంపై తిరిగి చర్చకు రాగా, ప్రభుత్వం సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక తాజాగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు సైతం నగర విస్తీర్ణాన్ని పెంచేందుకు వీలుగా మరో రెండు గ్రామాలను గత 45 గ్రామాల ప్రతిపాదనకు జోడించి కౌన్సిల్ ముందుంచి ఆమోదింపజేయడమేకాక, ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపడంతో దీనిపై ఉన్నతస్థాయిలో తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

గ్రేటర్ అయితే ఇలా

వాస్తవానికి ప్రస్తుతం నగర విస్తీర్ణం 61.88 చ.కి.మీ.కాగా, నగర జనాభా 10.97 లక్షలుగా ఉంది. అయితే ముందుగా చుట్టుపక్కల ఉన్న 15 గ్రామాలను విలీనం చేయాలన్న ప్రతిపాదనలు రాగా, అప్పట్లో నగర విస్తీర్ణం 91.06 చ.కి.మీ.కు పెరుగుతుందని అధికారులు లెక్కించారు. ఆపై మరో 30 గ్రామాలను విలీనంతో విస్తీర్ణం 403.70 చ.కి.మీ.కు పెరుగుతుందని లెక్కించారు. నగర జనాభ 14.74 లక్షలకు చేరుతుందని లెక్కలు కట్టారు. అయితే నేడు మరో రెండు గ్రామాల ప్రతిపాదనతో గ్రేటర్ విజయవాడ విస్తీర్ణం 418.89 చదరపు కిలోమీటర్లకు చేరుతుందని, జనాభా 15 లక్షలు దాటిపోతుందని అధికారులు చెబుతున్నారు.

దేవాలయాల అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలి

పెనుగంచిప్రోలు: భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాల అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సూచించారు. విజయవాడలోని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం సభ్యుడు చంద్రపట్ల లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ధర్మకర్తలమండలి అభినందన సభ పెనుగంచిప్రోలులో ఆదివారం నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ దేవాలయాల విశిష్టతను పెంచేలా ధర్మకర్తలు వ్యవహరించాలన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీ మంత్రి నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ధర్మర్తల మండలి ఛైర్మన్ గౌరంగబాబు, ఇతర సభ్యులను వారు ఘనంగా సత్కరించారు. తొలుత వారంతా తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



అభినందన సభలో మాట్లాడుతున్న ఎంపీ నాని

టాస్క్‌ఫోర్స్ పోలీసుల విస్తృత తనిఖీలు



హోటల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న పోలీసులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా లాడ్జీలు, హోటళ్లలో శనివారం తనిఖీలు చేపట్టారు. నగర కమిషనర్ డి.గౌతమ్ సవాంగ్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్, సీఐ సురేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో సిబ్బంది నగరంలోని పలు లాడ్జీలకు, హోటళ్లకు వెళ్లి వాటిల్లో దిగిన వారి వివరాలను సేకరించి పలువురి గుర్తింపు కార్డుల పరిశీలించి లగేజీలను క్షుణ్ణంగా సోదాలు చేపట్టారు. కృష్ణలంక, సూర్యారావుపేట, గవర్నర్‌పేట తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.



విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం రాత్రి జరిగిన పారిశ్రామికవేత్త బొర్రా గాంధీ కుమార్తె వివాహానికి ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, వసుంధర దంపతులు, మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్సీలు బుద్ధా వెంకన్న, రాజేంద్రప్రసాద్ తదితరులు హాజరయ్యారు. వధూవరులు దిగ్విజ, సునేశ్‌లను ఆశీర్వదించారు.

- ఈనాడు, విజయవాడ

జిల్లా ఓపెన్ చెస్ విజేత అభిరామ్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా చెస్ సంఘం సహకారంతో తుమ్మలపల్లి చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వన్‌టౌన్‌లోని కేబీఎన్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీలో వి.అభిరామ్ విజేతగా నిలిచాడు. మొత్తం అయిదు రౌండ్ల పాటు నిర్వహించిన ఈ టోర్నీలో వి.అభిరామ్, ఎన్.గోపికానాగసాహితి అయిదు పాయింట్లు సాధించి సమానంగా నిలిచాడు. బుచ్ హోల్డ్ పద్ధతి ద్వారా ప్రోగ్రెసివ్ స్కోర్ ఆధారంగా వరుసగా తొలి రెండు స్థానాలు ప్రకటించారు. పి.జ్యోతికిరణ్ నాలుగు పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. చిన్నారులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన పోటీల్లో అండర్-7 బాలుర విభాగంలో టి.నిశ్చల్, వేదాంత్, బాలికల విభాగంలో ఎస్.రమ్య, ఎన్.నిఖిల, అండర్-9 బాలుర విభాగంలో వీఎంవీఆదిత్య, టి.జీవన్, బాలికల విభాగంలో వి.శ్రీనిజ వైష్ణవి, యు.స్వప్నశ్రీ, అండర్-11 బాలుర విభాగంలో కె.విష్ణు, ఎస్.సన్నీ, బాలికల విభాగంలో కె.నిరుపమ్, బి.హర్షిత, అండర్-13 బాలుర విభాగంలో బి.దీపక్, బి.హరినాథ్, బాలికల విభాగంలో బి.నిహారిక, వి.హర్షవర్ధిని, అండర్-15 బాలుర విభాగంలో తరుణ్‌భార్గవ్, ఎస్.శ్రీనివాస్, బాలికల విభాగంలో పి.మేఘన, వి.హర్షితాదేవిలు వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. కళాశాల కమిటీ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ జె.పాండురంగారావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ ఎం.సాంబశివరావు, టి.శ్రీనివాసరావు, ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో అతిథులు జె.పాండురంగారావు, డాక్టర్ ఎం.సాంబశివరావు, తదితరులు

16న జిల్లా సబ్ జూనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో జిల్లా సబ్ జూనియర్ (అండర్-14) ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి జె.వెంకటేశ్వరరావు (కొండా) తెలిపారు. జనవరి ఒకటి, 2003 నుంచి డిసెంబరు 31, 2004 మధ్యలో జన్మించిన వారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఒరిజినల్ వయసు ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్ కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ నెల 16న ఉదయం 8 గంటలకు స్టేడియంలోని ఫుట్‌బాల్ మైదానంలో హాజరవ్వాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 21 నుంచి అనంతపురంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడతారని పేర్కొన్నారు.



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం.
  - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.

☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.

☆ కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.

☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.

☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేదీ: 18 **ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tgtwgurukulam.telangana.gov.in**